నేటి దినపత్రిక **సూర్య** 16వ

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,22 నవంబర్ 2023




# 34వ డివిజన్‌లో జనసేన భీమ్ యాత్ర



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన భీమ్ యాత్ర మంగళవారం జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇన్చార్జ్ & పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్ నాయకత్వంలో 34వ డివిజన్ ప్రాంతంలోని బ్యాంక్ పేటలో కాకినాడ సిటీ కార్యదర్శి ముత్యాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు స్థానిక దళితులను కలిసి వారికి దళితులకి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలని విశదీకరించారు. ఈ వై.సి.పి ప్రభుత్వం దళితుల ఓట్లు అర్థించి అధికారంలోకి వచ్చిందనీ, తీరా వచ్చాక వారిపైనే దౌర్జన్యాలు చేస్తోందనీ, తిరిగి వారిపైనే ఎస్.సి %ం% ఎస్.టి అట్రాసిటీస్ చట్టాన్ని ప్రయోగించి కేసులు బనాయిస్తోందని విమర్శించారు. దళితులంటే పూచికపుల్లతో సమానంగా ఈ ముఖ్యమంత్రి భావిస్తున్నాడనీ, అందుకే దళితులని చంపిన వారిని ప్రోత్సహిస్తూ పార్టీలో పదవులు ఇస్తున్నాడనీ, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని నిందిస్తూ వీళ్ళకి బుద్ధిచెప్పే రోజు దగ్గరపడిందనీ, జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి పోరాటానికి మద్దతు ఇచ్చి వై.ఎస్.ఆర్ పార్టీని మట్టుబెట్టాలని దళితులకు పిలుపునిచ్చారు. తదుపరి స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి అక్కడి మట్టిని ముంబైలోని ఆయన స్మారక స్థూపం వద్ద పెట్టడం కొరకు కలశంలో సేకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ నగర ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, బండి సుజాత,ముత్యాల దుర్గ శివకుమారి, యేలేటి సోనీ ఫ్లోరెన్స్, సబ్బే దీప్తి, బోడపాటి మరియ, బట్టు లీల, రమణమ్మ, ఉమ బట్టు లీల, రమణమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను నమ్మించి
# మోసం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం

**- ఫిషరీష్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం చేపట్టిన తెదేపా**

**కాకినాడ,మేజర్‌న్యూస్:**వైసీపీప్రభుత్వపాలనలో మత్స్యకారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, జగన్ రెడ్డి మత్స్యకారులను నమ్మించి మోసం చేసాడని కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మత్స్యకారనాయకులుపేర్కొన్నారు.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడికొండబాబు ఆధ్వర్యంలో మంగళ వారం మత్స్యశాఖ కార్యాలయం, ఏటిమొగ నందు నాడు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు చేకూరిన సంక్షేమ పథకాలు నేడు వైసిపి ప్రభుత్వం పాలనలో మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయంపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు చింతా పేర్రాజు,మూగురాజు మాట్లాడుతూ ప్రపంచమత్స్యకార దినోత్స వాన్ని ప్రపంచమంతా ఘనంగా నిర్వహించుకుంటే ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం వైసిపి ప్రభుత్వ పాలనలో మత్స్యకారులు ఆనందంగా జరుపుకోలేక పోతున్నారని,గత తెలుగుదేశం ప్రభుత్వ మత్స్యకారులను అన్నివిధాలుగాఆదుకొవడం జరిగిందిని, సబ్సిడీ ద్వారా బోట్లు, ఇంజిన్లు, వలలు ఐస్,బాక్సులు, ఏకోసౌండ్స్,జిపిఎస్,యుహెచ్ఎఫ్,డాట్స్ కమ్యూనికేషన్, 2



వీలర్స్,4 వీలర్స్, మత్స్యకారుల చెరువుల అభివృద్ధికి ఆర్థిక సహాయం, మత్స్యకార ప్రమాద బీమా, మత్స్యకార కోఆపరేటివ్ సొసైటీల నిర్వహణకు ఆర్థిక సహాయం, పెరిగిన డీజిల్ రేట్లు ప్రకారం ఆయిల్ సబ్సిడీ, మత్స్యకార పింఛన్లు అందించడం జరిగిందని కానీ జగన్ రెడ్డి ప్రభుత్వంనేడు మత్స్యకారులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందించకుండా పలు కారణాలు చూపి ఉన్న సంక్షేమ పథకాలనుతొలగిస్తున్నాడని,ఎన్నికల ప్రచారంలో జగన్ రెడ్డి 45 సం. నిండిన మత్స్యకారులకు పెన్షన్ అందజేస్తానని,మత్స్యకారుల హౌసింగ్ నిర్మాణానికి 5 లక్షల రూపాయల రుణం అందిస్తానని, కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటు చేస్తానని మత్స్యకారులకు హామీ ఇచ్చాడని, మత్స్యకారులకు ఇచ్చినహామీలనువేటినిఅమలు చేయకుండా నమ్మించి మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు. వనమాడి మోహన వర్మ, ఆరదాడి శివ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మత్స్యకారులు అందరూ మత్స్యకార దినోత్సవాన్నిఎంతో సంతోషంగా ఆనందంగా జరుపుకునేవారని, నేడు వైసిపి పాలనలో మత్స్యకార దినోత్సవం రోజునమత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టవలిసిన దుస్థితికి జగన్ రెడ్డి తీసుకువచ్చాడని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు అందజేసిన పట్టా భూములను కూడా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తను అనుచరులకు కట్టబట్టుకోవడం జరిగిందని, మత్సకారులకు సంబంధించిన కుంభాబి, షేకం రేవును ప్రైవేటు పోర్టుకు దారాదత్తం చేసి మత్స్యకా రులను మోసం చేశాడని, కరెంటు బిల్ సాకుతో గత ప్రభుత్వాం అందించిన సంక్షేమ పథకాలను కూడా వైసిపి ప్రభుత్వం తొలగించిందని, జగన్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులతో పాటు అన్ని కులాలు అన్ని వర్గాల వారి నికూడాఅన్ని విధాలుగా మోసంచేసిందని పేర్కొ న్నారు. తుమ్మల కొండలరావు, సంఘాని నాగేశ్వరరావు, అంగాని దుర్గారావు, పినపోతు రాము, రేకాడి లోవరాజు, ఓలేటి పాండురంగ, మల్లాడి చిన్న, ఎరిపిల్లిరాము,మాదే అంద్రియ్య, సంఘాన్ని నాగూర్, చింతపల్లి తాతారావు, సంఘానికి గంగాధరం, కామాడి సుబ్బారావు, మైలపిల్లి తాతారావు, చొక్కా బాబు రావు,పెద బాబు,సూరాడ చిన్నారావు,కొప్పాడి రాజు,పట్టా వెంకటే శ్వర్లు,ఎరిపిల్లి అబ్బాయి, కొండ్రు తాతారావు,గంపల లక్ష్మణరావు,కర్రీ నరసిం హ మూర్తి, వనమాడి కృపావర్మ, పెంటయ్య, పాలెపు శ్రీను, పాలెపు కృష్ణ, మేరుగురాజన్న, కొర్లయ్య పాల్గొన్నారు.

# టీచర్లు సిలబస్ సకాలంలో
# పూర్తి చేయాలి

**- కాకవాడ ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పీవో**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన ఎకడమిక్ ఇయర్ సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే ఉపాధ్యాయులను ఆదేశించారు. రంపచో దవరం మండలం కాకవాడ ఆశ్రమ పాఠశాలను మంగళవారం ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ముందుగా ఆశ్రమ పాఠశాలలో రిజిస్టర్లు, స్టోర్ రూమ్, అన్ని తరగతి గదులను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఈ సంవత్సరానికి సంబంధించి అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సిలబస్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యను బోధిస్తున్నది విద్యార్థులను పిఓ అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ప్రతీరోజు ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది ఆయన ఆరా తీశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్, విద్యార్థులకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్ లను అదేవిధంగా వివిధ రకాలైన రిజిస్టర్ లను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎవరికైనా జ్వరాలు ఉంటే వెంటనే దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలని ఆయన ఆదేశించారు. కూరగాయలు, నిత్యావసర వస్తువులు, కోడిగుడ్లు ఏ రోజులలో తీసుకు వస్తున్నారో ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ప్రధానోపాధ్యాయులు జి.ఆనంద్ రాజు, టీచర్లు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు పేరుతో అక్రమ వసూళ్లు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో సర్టిఫికెట్లు పేరుతో అక్రమ వసూళ్లు అరికట్టాలని ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేసింది. అమాయక ఆదివాసీలు నుండి నాన్ అవెల్ బులిటీ బర్త్ సర్టిఫికేట్స్, డెత్ సర్టిఫికెట్స్ ఇప్పించమని గ్రామ సచివాలయం, రెవెన్యూ అధికారుల వద్దకు వెడితే అధిక మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నారని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన అమాయక ఆదివాసులకు నాన్ అవైలబిలిటీ బర్త్ సర్టిఫికెట్ కోసం చిన్న రమణయ్యపేట సచివాలయానికి, దేవీపట్నం మండల తహసీల్దార్ కార్యాలయానికి వెడితే రెవెన్యూ అధికారులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆదివాసి జేఏసీ కమిటీకి తెలియజేస్తారన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులు పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇలా రెవిన్యూ అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడి ఆదివాసి తెగల పేరుతో నకిలీ ఎస్టీ కుల సర్టిఫికెట్స్ మంజూరు చేస్తున్నారన్నారు. ఇటువంటి రెవెన్యూ అధికారులు పై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని శేఖర్ డిమాండ్ చేశారు.

## తోట కుమార్ ఆధ్వర్యంలో 'స్కాముపై చైతన్యం' కార్యక్రమం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో స్కాముపై చైతన్యం కార్యక్రమం మంగళ వారం తోట కుమార్ ఆధ్వర్యంలో కొండయ్యపాలెంలోని పురుషోత్తమా లాడ్జ్ పరిసర ప్రాంతంలో జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ పి.ఏ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ రోజుకొకటి బట్టబయలు చేస్తున్న ప్రభుత్వ అవినీతిలను తాము నాదెండ్లగారు మాట కాకినాడలో అందరినోట అనే నినాదంతో ప్రతిరోజూ చైతన్య యాత్రని చేస్తున్నామన్నారు. ఈ వై.ఎస్.ఆర్ ప్రభుత్వం జగనన్న ఇళ్ళు అనే కొత్త పథకాన్ని ప్రకటించడం, పిల్లలకు స్కూలు బ్యాగ్లు షూలు ఇస్తున్నామని ఒక పథకం, గేదెలు కొని పంపిణీ చేస్తున్నామంటూ ఇంకో పథకం ఇలా రక రకాల పేర్లతో అడ్డగోగుగా నిస్సిగ్గగ వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారనీ తాము ఈ అవినీతిని ప్రజల్లో తీసుకెళ్ళి చైతన్యం చేస్తున్నామన్నారు.

ఈ అవినీతి వై.సి.పి ప్రభుత్వానికి పాలించే అర్హతలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట కుమార్, అగ్రహారపు సతీష, నగేష్, గరగ శ్రీనివాస్, మోనా కుమారి, కంచర్ల రమేష్, తోట కృష్ణ తేజ, తోరం చిరంజీవి, కరణం దుర్గాప్రసాద్, గుర్రం త్రిమూర్తులు, దుర్గాప్రసాద్, నందిపాటి రాము, కళ్యాణ్. కోటేశ్వరరావు, ముమ్మిడి గంగ తదితరులు పాల్గొన్నారు.

# 'స్కిల్' స్కాంలో చంద్రబాబు తప్పించుకోలేరు

**కరప, మేజర్ న్యూస్ :** స్కిల్ డెవలెప్‌మెంట్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటికీ తప్పించుకోలేరని, ఆయన వయసు, ఆరోగ్య సమస్యల వల్లే కోర్టు బెయిల్ మంజూరు చేసిందని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. మంగళవారం ఆయన కరపలో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు కనుసన్నల్లోనే స్కిల్ డవలెప్‌మెంట్ స్కాం జరిగిందన్నారు. చంద్రబాబు ఒత్తిడి మేరకే స్కిల్ డవలెప్‌మెంట్ కార్పోరేషన్ పేరుతో ఏర్పాటైన డమ్మీ కంపెనీలకు సుమారు 371 కోట్లు నిధులు మళ్లించారని తెలిపారు. అధికారులపై ఒత్తిడి తేవడంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబే స్వయంగా నిధులు విడుదల చేయాలని 13 చోట్ల సంతకాలు చేసారని గుర్తుచేసారు. నిధులు దుర్వినియోగం జరిగినట్లు న్యాయస్థానాలు కూడా విశ్వసించడం వల్లే చంద్రబాబుకు సుమారు రెండునెలల పాటు బెయిల్ ఇవ్వలేదన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో చంద్రబాబుకు ఎదురుదెబ్బలు తగలడంతో గత్యంతరం లేక వయసు, ఆరోగ్య సమస్యలను బూచిగా చూపగా న్యాయస్థానం మనవతాదృక్పదంతో బెయిల్ మంజూరు చేసింది తప్ప స్కాంలో చంద్రబాబు పాత్ర లేదని ఎక్కడా నిర్ధారణ చేయలేదన్నారు. నాయస్థానాల్లో చంద్రబాబుకు తాత్కాలికంగా ఉరట దక్కి ఉండవచ్చు కానీ, పూర్తిస్థాయి విచారణ జరిగిన తర్వాత చంద్రబాబు దోషిగా నిర్ధారణ కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి, వైస్ ఎంపిపి పాట్నీడి భీమన్న, ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ చింతా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత ఇండియా గ్యాస్ మంగళవారం సీతాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య అధ్యక్షతన,ఇండియా గ్యాస్ ఉచిత గ్యాస్ కనెక్షన్ ను బిజెపి నాయకులు నోముల రామారావు, పాయం వెంకయ్య వారి చేతుల మీదుగా 185 గ్యాస్ కనెక్షన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నోముల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య మాట్లాడుతూ దేశంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళలకు పెద్దపీట వేశారని, ప్రతి ఆడబిడ్డకు వంట గ్యాస్ పోయి ఇస్తున్నారు అని, పది కోట్ల యాభై లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్ దేశం మొత్తం మీద ఇవ్వడం జరిగింది అని అన్నారు. నరేంద్ర మోడీ దేశ మహిళలకు అన్ని రంగాలలో ముందడుగు ఉంచాలని, ఈ కార్యక్రమాన్ని చేపట్టారు అని, ఉచిత గ్యాస్ కాకుండా ప్రతి ఆడ కూతురుకు మరుగుదొడ్లు, అలాగే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ రోజున ప్రతి ఒక్క మహిళలకు నరేంద్ర మోడీ చేసే సేవలను అందరికి అందే విధంగా చూడాలని మరి ఒక దృఢమైన సకల్పంతో వారు ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతున్నది అని అన్నారు. ఏది ఏమైనా ఆనాడు వాజపేయి మన దేశ ప్రదానిగా ఉన్నప్పుడు నిరుపేదలైనటువంటి మహిళలలకు అందరికీ కూడా ఎటువంటి లోన్ సదుపాయం లేకుండా ఉండటం గమనించి వారికి డ్వాక్రా మహిళలుగా గ్రూపులు తయారుచేసి రుణాలు ఇప్పించడం కూడా జరిగింది. కావున ఈనాడు దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోడీ ఒక దృఢమైన సంకల్పంతో మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుంది అని మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సింతా దుర్గారావు, మహిళా మోర్చా శాంతకుమారి, మండల ప్రధాన కార్యదర్శి గుండుపూర్ రమేష్, మండల కార్యదర్శి బియ్యన వెంకట సాయి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ములకలపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలపై ఐక్యంగా పోరాడుదాము

**- ప్రపంచ మత్స్యదినోత్సవం సదస్సు పిలుపు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కాకినాడ సుందరయ్య భవనం నందు సదస్సు ఉప్పాడ సత్యనారాయణ అధ్యక్షతన ఏపీ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జాతీయ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం వర్కింగ్ కమిటీ సభ్యురాలు, సిహెచ్. రమణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన సముద్రం, నదులు,చెరువులపై మత్స్యకారులు హక్కు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బ్లూ ఎకానమీ, రాష్ట్రంలో 217 జీవోలు మత్స్యకారుల హక్కులు హరించే విషయాన్ని తెలియజేశాయని విమర్శించారు. మార్కెట్లో చేపల వ్యాపారం చేసుకుంటున్న మత్స్యకారులకు సదుపాయాలు కరువు వయ్యాయి అన్నారు. కాకినాడ పెద్ద మార్కెట్ నందు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని వాపోయారు. మార్కెట్టుకు గేట్లు లేక, మహిళలకుబాత్రూం లేక వచ్చే కస్టమర్లు వాహనాలు నిలుపుకునే స్థలము లేక అనేక ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. చాలా మార్కెట్లో తాగేందుకు కొళాయిలు లేవని అన్నారు. నేటికీ వారికి సొసైటీలు ఏర్పాటు చేయలేదని, ఎలక్షన్ సమయంలో మాత్రమే రాజకీయ నాయకులకు మత్స్య కారులు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఈ సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. గౌరవ అధ్యక్షులు ఎం రాజశేఖర్ మాట్లాడుతూ,మత్స్యకారులు విడివిడిగా ఉండొద్దని ఐక్యంగా కలసి ఉంటే బలం అన్నారు.

మత్స్యకారులు ఆదమరచి ఉంటే ఉనికినే కోల్పోతారని మత్స్యకారుల పట్ల ప్రభుత్వాలు దుర్మార్గమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయని వాటిని తిప్పి కొట్టడానికి గొంతులన్నీ కలపాలన్నారు. ఎప్పటినుండో ఉన్న మార్కెట్లకు పోటీగా కంటైనర్ల ద్వారా పోటీ మార్కెట్లని రాష్ట్రప్రభుత్వము ఏర్పాటు చేస్తుందని దీన్ని ఎదుర్కోవడానికి సిద్ధం కావాలన్నారు. నేటికీ కొనసాగుతున్న సొసైటీలకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు అమలు కావట్లేదు అన్నారు ఇది చాలా దుర్మార్గపు చర్యని వాపోయారు .మత్స్యకారులు అందరికీ సంగం ఎల్లవేళలా అండగా ఉండి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడలోని అన్ని చేపల మార్కెట్ల నుండి మత్స్య మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హరమ్మ, చిన్న, అప్పల నరస, లోకాలమ్మ, స్వరూప, రాజు, వీరమణి, నూకరాజు తదితరులు నాయకత్వం వహించగా పెద్ద ఎత్తున మత్స్య మహిళలు పాల్గొన్నారు. సుందరయ్య భవన్, కొత్తపేట మార్కెట్, ఘాటీ మార్కెట్, పెద్ద మార్కెట్, జగన్నాధపురం చిన మార్కెట్, రమణయ్యపేట మార్కెట్, ఇంద్రపాలెం మార్కెట్స్ వద్ద సంఘం జెండాలు ఆవిష్కరణ జరిగింది.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ పట్టణ సంఘం నాల్గవ తరగతి ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నికయింది. ఈ మేరకు వారు కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను మర్యాదపూర్వంగా సోమవారం కలిశారు. ఆల్ క్లాస్ ఫోర్ జిల్లా అడ్‌హాక్ కమిటీ చైర్మన్ సవరవు చినపాపారావు, కన్వీనర్ ఖండవల్లి చంద్రశేఖర్, కోశాధికారి కొప్పిశెట్టి కృష్ణలు నూతన కార్యవర్గాన్ని జిల్లా కలెక్టర్కు పరిచయం చేశారు. నూతన కార్యవర్గం : అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు తూరంగి తాతారావు, అధ్యక్షుడు ముక్కె రామకృష్ణ, ఉపాధ్య క్షుడు-1 కొల్లి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు-2 గుత్తుల సత్యనారాయణ, కార్యదర్శి రేవు రవి, సహాయ కార్యదర్శి-1 ఉద్దవోలు కృష్ణంరాజు, సహాయ కార్యదర్శి-2 కోనా అప్పారావు, కోశాధికారి ర్యాలీ యేసుబాబు లు ఎన్నికయ్యారు. వీరి పదవి కాలం మూడేళ్లు పాటు ఉంటుందని చెప్పారు.

## పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యం

**- ఈఆర్ఓ సిహెచ్ నాగ నరసింహారావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకమైన, దోషరహిత ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యమని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ, కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు స్పష్టం చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ- 2024 ప్రగతిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఈఆర్వో నాగ నరసింహారావు మాట్లాడుతూ ఫారం 6,7,8 ద్వారా వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. 2024 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నుండే యువత కూడా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నదే ఎన్నికల కమిషన్ నిర్ణయమన్నారు. ఇందుకోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ వంతు తోడ్పాటు అందించాలని ఈఆర్వో నాగ నరసింహారావు కోరారు. ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులు, తొలగింపునకు సంబంధించి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, పరిష్కారంపై ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన ఓటర్ల తుది జాబితా ప్రచురితమవుతుందన్నారు. సమావేశంలో ఏ ఈఆర్వోలు కోన శ్రీనివాస్, మురళీకృష్ణ, హరిదాస్, నాగశాస్త్రులు, జాన్ బాబు, వరహాల బాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు ఎం.జి.కే. కిషోర్ (వైయస్సార్సీపి), ఓమ్మి బాలాజీ, గదుల సాయిబాబా (టిడిపి), అప్పారావు (బీఎస్పీ), పలివెల వీరబాబు (సిపిఐ) తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం,
22 నవంబర్ 2023


## 39వ డివిజన్‌లో జనసేన 'దివ్యాంగులకు భరోసా' యాత్ర



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ నాయకులు పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలమేరకు మావులూరి సురేష్ & రాగిణిల ఆధ్వర్యంలో మంగళవారం 39 వ డివిజన్లో దివ్యాంగుల భరోసా యాత్ర జరిగింది. ఈ యాత్రలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు దివ్యాంగులు గొర్ల సన్నీ, స్టీఫెన్, క్రిషన్తో కలిసి వారితో వారి సమస్యలపై చర్చించి భరోసానిచ్చే ప్రయత్నం చేసారు. దివ్యాంగులు భవిష్యత్తుపై బెంగతో భారంగా రోజులు వెళ్ళబుచ్చడం అమానుషమనీ, ముందుగా వారికి ఆలోపాన్ని అధిగమించే మానసిక మనోబలాన్ని అందచేయవలసిన బాధ్యత ప్రభుత్వనిదేనన్నారు. ఈ వై.సి.పి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే రాబోయే తరం నిస్తేజం అవుతుందనీ ఇది సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల శ్రీనివాస్, ముమ్మిడి కోటేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## దివిలిలో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంప్ - పాల్గొన్న డా.శ్రావణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో మంగళవారం జిల్లా వైద్యాధికారుల సూచనల మేరకు డిప్యూటీ డిఎం & హెచ్ఓ డా.పి.సరిత ఆదేశాలతో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంప్ డా.శ్రావణి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు 14 రకాల టెస్టులతో పాటు 76 రకాల మందులు ఉచితంగా అందజేశారు. పలువురికి బిపి, షుగర్ టెస్టులు నిర్వహించడంతో పాటు, వైద్యులు ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు**



**కరప, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సూచించారు. మంగళవారం కరపలో స్థానిక చంద్రన్న సమావేశ మందిరంలో మండల పరిషత్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే కన్నబాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశంలో ముందుగా శాఖల వారీగా చర్చ జరగ్గా, సభ్యులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

అనంతరం కన్నబాబు మాట్లాడుతూ పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఒకవైపు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేయడంతోపాటు గ్రామాల్లో నెలకొన్న మౌళిక సౌకర్యాల కల్పనకు అనేక పథకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులను అభివృద్ధి చేయడంతో పాటు, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇతర ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు తనకు, అధికారుల దృష్టికి తీసుకొస్తే తక్షణ పరిష్కారం చేయడం జరుతుందన్నారు.

ఈ సందర్భంగా ఆయన మండలంలో పలు గ్రామాల్లో పురోగతిలో ఉన్న గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలతో పాటు ఇతర అభివృద్ది పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, వైస్ ఎంపిపి పాట్నీడి భీమన్న, ఎంపిడిఓ కె.అప్పారావు, తహశీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఎడిఎ బాబూరావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన

**- ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్‌లు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా వై.యస్.జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పెద్దాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీలు పేర్కొన్నారు. మంగళవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక క్రిస్టయన్‌పేటలో గల సచివాలయం వద్ద వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వైసిపి జెండాను మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు ఆవిష్కరించి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించి, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ అర్హులైన అందరికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, సంక్షేమ పథకాల అమలులో కులం, మతం, వర్గం, రాజకీయం చూడకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని, సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, కావున 2వ సారి ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మో హన్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. కౌన్సిలర్లు విడదాసరి రాజా, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు గుర్రాల యాకోబు, తలారి ధర్మేంద్రకుమార్, తాటికొండ పెదకాపు, బొబ్బిలి హరిబాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గడపా వీరబాబు మృతికి సిఐటియు సంతాపం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎపి బిల్డింగ్ & అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దాపురం పట్టణ అధ్యక్షులు గడపా వీరబాబు మృతికి సిఐటియు, సిపిఎం సంతాపం తెలియజేసాయి. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపైన, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన జరిగే పోరాటంలో భాగస్వామ్యం అవడం, అందరిని సమీకరించడంలో వీరబాబు ముందుండేవారని, ఆయన మృతికి ప్రజా సంఘాలకు తీరని లోటు అని, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిరపురపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, చింతల సత్యనారాయణ, రమణ, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహమూర్తి తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లు అర్పించినవారిలో ఉన్నారు.

## ధర్నాకు సిద్ధమవుతున్న కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ తమ డిమాండ్ల సాధనకై తమ యూనియన్ ఎపిఎంసిఏ ఆధ్వర్యంలో త్వరలో రోడ్డు ఎక్కి ధర్నాలు చేయబోతున్నట్లు వారు తెలిపారు. మంగళవారం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు కాండ్రకోట పిహెచ్‌సి డాక్టర్ ఉష ప్రియదర్శినికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు రెండు నెలల నుంచి జీతాలు రావడం లేదని, అలాగే పది నెలల నుంచి ఇన్‌సెంటివ్ కూడా రానందున రోజువారీ విధులకు హాజరు కావడానికి చార్జీలు మరియు ఇంటి నిర్వహణ ఖర్చులకు చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. త్వరలో ధర్నా కార్యక్రమాలకు సిద్ధమవుతున్నామని, దానిలో భాగంగానే అన్ని మండలాలలో ఆయా పిహెచ్‌సి పరిధిలో డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో పనిచేసే విలేజ్ హెల్త్ ఆఫీసర్లు మూకుమ్మడిగా అందరూ వినతిపత్రం డాక్టర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు ఊర్మిళాదేవి, రాజీవ్, జోయల్, స్వర్ణలత, సౌజన్య, శ్రావణి, వెంకటలక్ష్మీ, వెంకటేష్, కళ్యాణ్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి అక్షింతలతో శోభాయాత్ర



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో రంపచోడవరంలో శోభాయాత్ర నిర్వహించారు. ఏ.ఎస్.ఆర్ జిల్లా రంపచోడవరంలో మంగళవారం అయోధ్య నుండి వచ్చిన రాములవారి "అక్షింతలు"లతో విశ్వహిందూ పరిషత్ జిల్లా వైస్ సెక్రటరీ అన్నంరెడ్డి నందకిషొర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

రంపచోడవరంలో కోదండ రామాలయం వద్దకు ముందుగా రావడం జరిగింది. ఆతర్వాత గ్రామంలో రామ నామ స్మరణతో ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్ర నిర్వహించారని ధర్మ ప్రచార సేవా భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేశారు.

## మహాధర్నాను జయప్రదం చేయాలి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 27, 28 తేదీలలో విజయవాడలో మహాధర్నా జరగనుందని, ఈ ధర్నాను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ తెలిపారు. మంగళవారం పెద్దాపురంలో జట్టు లేబర్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడలో ఈ నెల 27, 28 తేదీలలో జింఖానా గ్రౌండ్స్‌లో మహాధర్నా జరగనుందని, ఈ ధర్నాకు కార్మికులు, కర్షకులు, రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు, ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జట్టు లేబర్ యూనియన్ అధ్యక్షులు గోకేడ బాబూరావు, కన్నూరి వెంకన్న, బొడ్డు శ్రీనివాస్, ఎస్.ఏడుకొండలు, ఎస్.శ్రీనివాస్, పల్లి దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులు



**రాజవొమ్మంగి,మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి పంచాయతీ లో పలు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కి మండలప్రజా ప్రతి నిధులుమండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణవినతి పత్రాలు అందజేశారు. జడ్డంగి నుండి చిన్నయ్యపాలెం, జమ్మిసవిడి మీదుగా సింగంపల్లి తారు రోడ్డు జడ్డంగి హాస్పటల్లో పలు సమస్యల గురించి బర్త్ వెయిటంగ్ హాలు,రాబిస్ వ్యాక్సిన్ కోసంమందుల బడ్జెట్ పెంచడం కోసం పీహెచ్ సి చుట్టూ అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్ పూర్తి చేయడానికి జడ్డంగి చైతన్ నగర్‌లోఅంగన్వాడీ కేంద్రం నిర్మాణం కోసం, రేవటిపాలెంలో ఎంపీపీ స్కూల్ భవననిర్మాణం కోసం,నేషనల్ హైవేలో రోడ్డు పక్క ఉన్న ఇల్లు కోల్పోయిన బాధితుల ఖాతాలో నగదు జాములు చేయాలని, కోరగాకలెక్టర్ సానుకూలం గా స్పందించి నట్లు రామకృష్ణ, మురళీకృష్ణ తెలిపారు.జడ్డంగి నుండ సింగంపల్లి రోడ్డు డిసెంబర్ మొదటి వారంలో శాంక్షన్ చేస్తామని చెప్పారన్నారు. అలానే 516 ఈ జాతీయ రహదారిలో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు15 రోజుల్లో నగదుఎకౌంట్లో జమ చేస్తామన్నట్లు తెలిపారు అన్నారు.హాస్పటల్‌లో మందుల కొరత లేకుండా చేస్తానని వీటన్నింటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. వీరి వెంట కో ఆప్షన్ సభ్యులుఅడపా కామేష్, వీరమల్ల చిన్న ఉన్నారు.

## తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో అంబాజీపేట క్రీడాకారుల ప్రతిభ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఈ నెల 18, 19 తేదీలలో తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కబర్చి ద్వితీయ స్థానంలో నిలిచారని తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. అంబాజీపేటలో తైక్వాండో క్రీడాకారులను మంగళవారం పలువురు అభినందించారు. 41వ సబ్ జూనియర్, 6వ కెడిట్ ఇంటర్ డిస్ట్రిక్ పోటీలు నిర్వహించారన్నారు. సబ్ జూనియర్ విభాగంలో కె.లాస్య అదిక, జి.లహితి తేజ, కెడిట్ విభాగంలో జి.పూజితా దేవి, ఆర్.హెచ్.వి.మూర్తిలు తృతీయ స్థానాల్లో నిలిచారని త్రిమూర్తులు తెలిపారు. తైక్వాండో విద్యార్థులను హెచ్ఎం కె.సాయిరామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# ప్రజాసంక్షేమంలో దేశంలోనే రాష్టానికి ప్రథమ స్థానం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం గోడి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరలా సీఎం జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. గ్రామంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపించడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్న మన ప్రియతమ ముఖ్యమంత్రి మరియు సంక్షేమ సంతకాల ముఖ్యమంత్రి, పేద ప్రజల గుండెచప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అల్లవరం మండలం గుడి సచివాలయం పరిధిలో గత నాలుగు సంవత్సరాలలో 16 కోట్ల 63 లక్షల 77 వేల 168 రూపాయలుతో డి బి టీ మరియు నాన్ డి బి టీ ద్వారా గ్రామానికి ఖర్చు పెట్టారని తెలియజేశారు. మన రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు నాడు నేడు, అమ్మ ఒడి ,జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, గోరుముద్ద జగనన్న విద్యా కానుక వంటి పథకాలతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దారని, వైద్య రంగంలో ప్రతి గ్రామంలో వైయస్సార్ విలేజ్ క్లినిక్ మరియు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ , జగనన్న ఆరోగ్య సురక్ష వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆరోగ్య భీమా కల్పిస్తూ ప్రజల ఆరోగ్యానికి రక్షణగా ఉంటూ ఆంధ్ర ప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దారని ఈ సందర్భంగా కొనియాడారు. అంతేకాకుండా 30 లక్షల జగనన్న ఇంటి స్థలాలు కేటాయించి గృహ నిర్మాణం చేపడుతున్న ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలోనూ లేదని ఇటువంటి ముఖ్యమంత్రి గారు మరలా వస్తే మన రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ అన్ని వర్గాల వారిని సమాన న్యాయం కల్పిస్తారని కాబట్టి మరొకసారి మీరందరూ మన ప్రియతమ ముఖ్యమంత్రిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లవరం జడ్పిటిసి కొనుకు గౌతమి మహేష్, ఎంపీపీ ఇళ్ల శేషగిరి రావు, మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ వైస్ ఎంపీపీ వడ్డీ గంగా, తిక్కా శ్రీనివాస్, తిక్కా ప్రసాద్, పాటి శ్రీరామ్, పులుసుగంటి రాజేశ్వరి, దొమ్మేటి వెంకటేశ్వరరావు, రేవు శ్రీనివాసరావు, కడలి సత్యప్రసాద్, జల్లి ఏడుకొండలు, చెవల శ్రీనివాసరావు, మాకే వెంకటరమణ, కుక్కల అర్జున్ రావు, రొక్కాల త్రిమూర్తులు, గ్రామ వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు వద్దు - చదువే ముద్దు - సిడిపిఓ ఉష



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక వెలుగు కార్యాలయం నందు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.ఉమాదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిషేధ చట్టంపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిడిపిఓ జి.ఉష పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలు నిషేధ చట్టం 2006 ప్రకారం 18 సం.లు లోపు ఉన్న అమ్మాయికి, 21 సం.లు లోపు ఉన్న అబ్బాయికి వివాహం చేస్తే పెండ్లి కుమారునికి, వారి తల్లితండ్రులకు, పెళ్ళిలో పాల్గొన్నవారికి, పెళ్ళికి సహకరించిన వారిని చట్ట ప్రకారం శిక్షించి, జరిమానా విధించబడుతుందని ఆమె తెలిపారు. అలాగే ఆడపిల్లలను కాపాడుకోవడం, చదివించడం మనందరి బాధ్యత అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిసిలు కె.తవుడు, దుర్గ, కుమారి, పలువురు మహిళా సంఘాల సభ్యులు, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురంలో స్థానిక వీర్రాజు హైస్కూల్ నందు బాల్య వివాహ నిషేధ చట్టం అవగాహన కార్యక్రమం, బాల్య వివాహాల వచ్చే సమస్యలు విద్యార్థులకు సిడిపిఓ జి.ఉష ఆధ్వర్యంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానొపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సూపర్‌వైజర్ సిహెచ్.వెంకటలక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు స్వీకరణ



**- హేతుబద్ధతతో కూడిన ఓటర్ల జాబితా రూపకల్పన - ఈ ఆర్వో**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితాలో ఓటర్ల గురించి అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందని, అలాగే కొత్తగా ఓటు నమోదుకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవచ్చునని ఈఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం సాయంత్రం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటరు నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో తెలుపుతూ పెద్దాపురం నియోజకవర్గంలో ఓటర్లుగా చేర్చేందుకు అర్హతగా ఉన్నవారు ఫారం-6కు 613 ధరఖాస్తులు, మరణించినవారు లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఫారం-7కు 67 ధరఖాస్తులు మరియు ఓటర్ల జాబితాలో మార్పులు సవరణ కొరకు ఫారం-8కు 232 ధరఖాస్తులు వచ్చాయని సహాయ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి తెలిపారు. గత వారంలో వచ్చిన చేర్పులు, తొలగింపులు, దిద్దుబాట్లు, ఫారం-9, 10, 11, 11ఏ మరియు 11బిలకు సంబంధించిన ధరఖాస్తులు జాబితా మరియు క్లైములు, అభ్యంతరాల (ఫారం-6, ఫారం-7, ఫారం-8) జాబితా మరియు ప్రత్యేక ప్రచార రోజులకు సంబంధించిన అంశములపై చర్చించారు. అలాగే ఓటర్ జాబితా నందు సవరణ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల యొక్క సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది. నియోజకవర్గానికి సంబంధించి పి.ఎస్.ఇ. మరియు డి.ఎస్.ఇ. 6440 కలవని, వాటికి సంబంధించి ఫారం8లు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరుగుతుందని, ఈఆర్వో తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జడ్పిటిసి గవరసాన సూరిబాబు(వైకాపా), టిడిపి రంధి సత్యనారాయణ, పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఈఆర్వోలు జె.సురేంద్ర, సామర్లకోట మున్సిపల్ కమీషనర్ రామారావు, తహశీల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

**- కలెక్టర్‌కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రైవేటు విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీ. నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటున్న జర్నలిస్టులు ఎటువంటి వేతనాలు లేకుండా పనిచేస్తున్నారని, వృత్తి పట్ల అంకిత భావంతో పని చేస్తూ ఆర్థిక పరంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పిల్లల ఫీజులు కట్టలేక అనేకమంది జర్నలిస్టులు సతమతమవుతునన్నారని, అటువంటి పేద జర్నలిస్టులను ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నారని, వెంటనే కాకినాడ జిల్లాలో కూడా ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ప్రైవేట్ విద్య సంస్థలకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సానుకూలంగా స్పందిస్తూ ఈరోజు సాయంత్రానికి సర్కులర్ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్య పట్ల సహృదయంతో స్పందించిన జిల్లా కలెక్టర్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వీధి గోపినాథ్, మీడియా సెక్రటరీ పుర్రె త్రినాథ్, సోషల్ మీడియా సెక్రటరీ దాసరి శ్రీనివాస్, నాయకులు జి.చిరంజీవి కుమార్, సుధీర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారంటీ- బాబు గ్యారంటీ కార్యక్రమం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధి పుల్లేటికుర్రు గ్రామంలో బూత్ నెంబర్ 147లో భవిష్యత్తు గ్యారెంటీ బాబు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని భవిష్యత్తు గ్యారంటీ, బాబు గ్యారంటీ పత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, బూత్ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పబ్బినీడి రాంబాబు, యూనిట్ ఇంచార్జ్ దాసరి శ్రీనివాసరావు, గోడ సత్యనారాయణ, దొమ్మేటి సురేష్ కుమార్, గొర్రెల నాగరాజు, కముజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా టిడిపి చేరికలు..



**గోకవరం, మేజర్ న్యూస్ :** మోడ్రన్ ఇంద్రమ్మ కాలనీలో దళితులు, మైనార్టీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచి చాలామంది టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, వీరందరికీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలతో సాధన పార్టీలోకి స్వాగతం పలికారు. రాబోయే రోజుల్లో టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో వెజినరీ నాయకుడు చంద్రబాబు, పోరాటయోధులు పవన్ కళ్యాణ్‌తో కలిసి సంక్షేమ ప్రభుత్వాన్ని అందించబోతున్నారని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు

**– ఉద్యోగ అవకాశాలు అందించే**
**అత్యంత ప్రతిష్టాత్మకమైన కోర్స్ బిఎస్సీ ఫిషరీస్**
**– సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ పి.అండే మురళీధర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం-2023 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం జరిగింది. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో ప్రారంభమైన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బిఎస్సీ ఫిషరీస్ కోర్సును ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మారుతున్న పరిస్థితులకు, సాంకేతికతకు అనుగుణంగా ప్రవేశపెడుతున్న కోర్సులలో అనేక అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలతో నిర్వహిస్తున్న ఫిషరీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులు రాబోయే రోజులలో ఉత్తమ అవకాశాలను పొందుతారని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో, ఉత్తమ అధ్యాపక బృందంతో చేపల సంరక్షణకు, మత్స్య సంపదను పెంపొందించేందుకు అనుకున్నమైన సాంకేతికతను విద్యార్థులు నేర్చుకుంటున్నారని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు దీటుగా ఫిషరీస్ విద్యార్థులకు ప్లేస్మెంట్స్ తీసుకొస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన షిఫ్ట్ ఏ డి శ్రీమతి శ్రావణి మాట్లాడుతూ ఆక్వా రంగంలో విద్యార్థులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ ఐ సి ఏ ఆర్ – సిఐఎఫ్ఈ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ పి.అండే మురళీధర్ మాట్లాడుతూ వరల్డ్ ఫోరమ్ ఆఫ్ ఫిష్ హార్వెస్టర్స్ తీసుకున్న నిర్ణయాలను, స్థిరమైన ఫిషింగ్ పద్ధతులు, విధానాలను విద్యార్థులకు వివరించారు. సముద్ర పర్యావరణ వ్యవస్థల రక్షణ, ప్రపంచవ్యాప్తంగా మత్స్య సంపదపై ఆధారపడిన కోట్లాది మంది జీవనోపాధి వంటి విషయాలను వివరించారు. విద్యార్థులు చేపల పెంపకం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచుకొని, స్థిరమైన ఫిషింగ్ పద్ధతుల అమలు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఎస్సీ ఫిషరీస్ కోర్స్ ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఫిషరీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులలో పరిశోధనాభిలాష పెరగాలని పిలుపునిచ్చారు. అనంతరం కాకినాడ షిఫ్ట్ , రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ డాక్టర్ పి రామ్మోహన్ రావు , కాకినాడ ఎస్ జి ఎస్ ఆక్వా సొల్యూషన్స్ సీనియర్ కన్సల్టెంట్ టి మధుమోహన్ చేపల పెంపకం మరియు ఉత్పత్తి, పద్ధతులపై విద్యార్థులకు టెక్నికల్ సెషన్స్ నిర్వహించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వహించిన వివిధ పోటీలలో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులైన సప్తగిరి హేచరీస్ పెదబాబు, కే.నారాయణరాజు,శివాజీ,టి శ్రీనివాస్ రెడ్డి, విసుధీర్, పివి సుబ్రహ్మణ్యం లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఫిషరీస్ విభాగాధిపతి డాక్టర్ కే నరసింహమూర్తి, అలీ, పిఅనూష తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై కేసు కొట్టేయలేదు

**– అనారోగ్యం పై జాలిపడి బెయిల్ ఇచ్చింది**
**– జమ్మలమడక నాగమణి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్కిల్ స్కామ్‌లో జైల్లో ఉన్న చంద్రబాబుకు మానవతా దృక్పథంతో జాలిపడి అనారోగ్యానికి చికిత్స చేసుకునేందుకు హైకోర్టు బెయిల్ ఇచ్చిందని, కేసు ఇంకా కొట్టేయలేదని ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్ఆర్సీపీ ఉమ్మడి గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ జమ్మలమడక నాగమణి అభిప్రాయపడ్డారు. గతంలో కండిషనల్ బెయిల్ ఇచ్చిన హైకోర్టు, ప్రస్తుతం సాధారణ బెయిలు ఇచ్చిందన్నారు. స్కిల్ స్కాం కు సంబంధించి శిక్ష పడితే, ఆ శిక్ష అనుభవించడానికి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఉరిశిక్ష పడిన వ్యక్తికైనా అనారోగ్యం కలిగితే చికిత్స చేయించి పూర్తి ఆరోగ్యవంతులు అయిన తర్వాత మాత్రమే ఆ శిక్ష అమలు చేస్తారన్నారు. ఇలాంటి సందర్భంలో భాగంగా మాత్రమే చికిత్స నిమిత్తం కండిషనల్ బెయిల్, తర్వాత సాధారణ బెయిల్ వచ్చిందన్నారు. తన ఆరోగ్యం పై మొదటి నుంచి తప్పుడు మెడికల్ రిపోర్టులు తెచ్చి కేసుల నుండి బయటపడే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని నాగమణి ఆరోపించారు. వివిధ కేసుల్లో చంద్రబాబు మళ్లీ జైలుకెళ్లే అవకాశం ఉందని ఆమె తెలిపారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలు ప్రజలకు తెలిసిపోయాయన్నారు. చంద్రబాబును ప్రస్తుతం ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని, 2024 సంవత్సరంలో కూడా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జమ్మలమడక నాగమణి ధీమా వ్యక్తం చేశారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం లక్ష్మీ నరసాపురం కు చెందిన నల్లమిల్లి సుబ్బా రెడ్డి రూ. 10 వేలు, నగరం కు చెందిన కడలి శ్రీనివాస గణపతి రూ.10,116 లు, రాజమండ్రి కి చెందిన కుడిపూడి శేఖర్ రూ.10,116 లు, అప్పసాని ఫణీంద్రనాథ్ రూ.10,116 లు, పాసర్లపూడి కి చెందిన ఎస్.వి. రామకృష్ణ రూ.10,116 లు, ధవళేశ్వరం కు చెందిన గుత్తుల అమరనాథ్ రూ.10,116 లు, భీమవరంకు చెందిన చెంగల్వల రామారావు రూ.10,116 లు, ముదునూరి వెంకటరాజు రూ.10,116 లు, పెన్మెత్స చైతన్య వెంకట సుబ్బరాజు రూ.10,116 లు, ఆత్రేయపురం కు చెందిన ముదునూరి వెంకట సూరపరాజు రూ.10,116 లు, హైదరబాద్ కు చెందిన జెట్టి విష్ణుకుమార్ రూ.10,116 లు, రాజానగరంకు చెందిన సర్ సాయి కిరణ్ రూ.10 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటం అందించారు.

## మర్రివాడలో 'వికసిత భారత్' యాత్ర ప్రారంభం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా మన సంకల్పం "వికసిత భారత్" యాత్ర అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం మర్రివాడ గ్రామంలో మంగళవారం ప్రారంభమైంది. మర్రివాడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో మోడీ ప్రవేశపెట్టిన వివిధ కార్యక్రమాల గురించి ఇంచార్జ్ శ్రీనివాస్, సెక్రటరీ లక్ష్మి వివరించడం జరిగింది. అలాగే రంపచోడవరం ఎస్‌బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సాయిచందర్ జన్ ధన్ యోజన ఖాతాల గురించి, ఇతర పాలసీల గురించి వివరించడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించి ఆత్మా అధికారిణి జయశ్రీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహిణి, ఆస్పత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు హాజరై మెడికల్ క్యాంపు నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ రాఘవ పిల్లలు, బాలింతలకు పౌష్టిక ఆహారం గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా రంప గ్రామంలోను రంప సర్పంచ్ దేవి, ఉప సర్పంచ్ టోని ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రంపచోడవరం బిజెపి మండల అధ్యక్షులు ముర్ల బాలు రెడ్డి, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు డాక్టర్ కోసూరి విశ్వనాధ సత్యనారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ళబొజ్జిరెడ్డి, తుర్రం బాబురావు దొర, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి, కొండ్ల కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి, రంపచోడవరం మండలం గిరిజన మోర్చా అధ్యక్షులు మడకం వరప్రసాద్ దొర, మండల యువ మోర్చా అధ్యక్షుడు చవలం శుభక్రిష్ణ దొర, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ చిత్రపటం లేకుండా ఈ కార్యక్రమం అధికారుల లోపంగా భావిస్తున్నామని బిజెపి నాయకులు పేర్కొన్నారు. జల జీవన్ మిషన్ కింద ఈ రెండు పంచాయతీ గ్రామాల్లో ఇంటింటి కుళాయిలు లేవన్నారు. ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులు ఎక్కడా కాన రాలేదన్నారు. మన సంకల్పం వికసిత భారత్ కార్యక్రమంలో నరేంద్ర మోడీ చిత్రపటంతో కూడిన 2024 క్యాలెండర్, కరపత్రాలు గ్రామస్తులకు అందలేదన్నారు. ఎక్కువ క్యాలెండర్లు, కరపత్రాలు, చిన్న హ్యాండ్ బుక్స్ ఇప్పించాలని కోరారు.

## ఉజ్వల భవిష్యత్ ఓటు పునాది



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి ఓటే పునాదని కొత్తపేట ఆర్డీవో ఎమ్.ముక్కంటి విద్యార్థులకు ఉద్బోధించారు. స్థానిక శతాబ్ది డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటుపై అవగాహన,ఓటు నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెమినార్ హాల్ నందు సమావేశం నిర్వహించారు.ఆర్డిఓ ముక్కంటి,తహశీల్దార్ జి.డి కిషోర్ బాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో ముక్కంటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలకు మాతృకయిన భారతదేశంలో ఓటు ప్రాధాన్యత ఎంతో ఉందని అన్నారు.ఓటు విలువను అర్థంచేసుకుని దానిని సార్ధకం చేసుకున్నట్లయితే భావితరాలకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ఓటుఎంతగానో ఉపయోగపడు తుందని విద్యార్థులకు సూచించారు.తహశీల్దార్ మాట్లాడుతూ మనం ఎన్నుకునే ప్రజా ప్రతినిధులు సక్రమంగా పరిపాలించకపోతే దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిపోతాయని అన్నారు.జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ నాగమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ అధికారులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు.వయోజనలైన విద్యార్థులు ఇతర ఓటర్లను ప్రభావితంచేయడంద్వారామంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవచ్చని అన్నారు.ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కె.ఏడుకొండలు,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అజ్జమ్మ,వీఆర్వోలు ఏసు,వీరేంద్ర,సీనియర్ అధ్యాపకులు జి.శ్రీనివాస్, వి.వి.వి.ఎస్ సుబ్బారావు,ఎమ్.సుధ తదితరులు పాల్గొన్నారు.

# రేపు గోరింటలో ఏకాహాం

**– శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు ఆధ్వర్యంలో**
**– పాల్గొననున్న పలు భజన సమాజాలు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం గోరింటలో పెద రామాలయం వద్ద 60వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, ఆలయకమిటి వారి ఆధ్వర్యంలో నవంబర్ 23 గురువారం కార్తీక మాసం పురస్కరించుకుని ఏకాహాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో ఈ ఏకాహాం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ ఏకాహాంలో గ్రామ ప్రజలు, భక్తులు, వివిధ భజన సమాజల సభ్యులు సహకారం అందిస్తున్నారని, దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం నిర్విరామంగా జరుపుతున్నట్లు ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓంశక్తి మహిళా భజన సమాజం సభ్యులు, షీరిడి సాయి మహిళా భజన సమాజం, రాయవరం మహిళా భజన సమాజం, కేదారేశ్వర గాయత్రి మహిళా భజన సమాజం (గుడివాడ), ఈశ్వరమ్మ మహిళా భజన సమాజం (పులిమేరు) సభ్యులుతో పాటు భజన సమాజాలు ఈ ఏకాహాంలో పాల్గొంటాయని ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి బుజ్జి, మణుగుల శ్రీను, పిడుగు రామకృష్ణ, నాయుడు చంటిబాబు, నాయుడు ప్రకాశరావు, పచ్చిపాల చంద్రరావు, మిరియాల పాండవులు, ఉండ్రు తమ్ముడు, అడబాల నాగేశ్వరరావు, ఉండ్రు వెంకన్న, నాయుడు చంటిబాబు, జువ్వల పూసలు, ఈసం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ రక్షణలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలి

**– సబ్ డిఎఫ్ఓ శ్రీ రామారావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అడవులను కాపాడడంలో అటవీ సిబ్బంది బాధ్యతగా వ్యవ హరించాలని అడ్డతీగల డివిజన్ సబ్ డి ఎఫ్ ఓ బి. శ్రీరామారావు అన్నారు. మంగళవారం అడ్డతీగలలో ఈనెల 14న బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారిగా రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి విచ్చేశారు. తొలి తగ అటవీ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. డెవలప్మెంట్ ఆక్టివి టీస్, అకౌంటింగ్ సెక్షన్ నిమిత్తం సూచనలు సలహాలు ఇచ్చారు. రేంజ్ పరిధిలోని టేకు, ఇతర జాతుల వృక్షాలను రక్షించే బాధ్యత అటవీ సిబ్బందిపై ఉందని ప్రతి చెట్టు విలువైన దేనని సబ్ డి ఎఫ్ ఓ అన్నారు. అనంతరం రాజవొమ్మంగి నుండి బూరుగుపల్లి వరకు నిర్మిస్తున్న రహదారిని పరిశీలించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి మడకం అబ్బాయి దొర, ఎఫ్ ఎస్ ఓ రాము, అటవీ సిబ్బంది ఉన్నారు.

# మేధావులు అందరూ గ్రంధాలయ పాఠకులే...

**– హౌసింగ్ చైర్మన్ దొరబాబు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** దేశ నాయకులుగా మనం పిలుస్తున్న వారంతా పూర్వం గ్రంధాలయ పాఠకులే నని వారిని ఆదర్శంగా తీసుకుని నేటితరం విద్యార్దులు పుస్తక పఠనం అలవర్చు కావాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమము సామర్లకోట శాఖా గ్రంథాలయంలో సోమవారం ఘనంగా జరిగింది. గ్రంథాలయ అధికారిని బందిల రత్నమని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హౌసింగ్ చైర్మన్ దొరబాబు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకో వచ్చునన్నారు. గ్రంథాలయాల్లో పుస్తకాలు, వార్తా పత్రికలు చదివి అనేకమంది పూర్వ విద్యార్దులు ప్రస్తుతం పలు టీవీ ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. గ్రంథాలయానికి వచ్చే వార్తాపత్రికలు, కాంపిటేటివ్ బుక్స్ చదవడం ద్వారా యువకులు పోటీ పరీక్షలకు సిద్ధపడవచ్చు నన్నారు. అనంతరం గ్రంథాలయంలో జరిగిన వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కాగా ఈ సందర్భంగా గ్రంథాలయానికి సొంత భవనం అవసరత ఉన్నదని, దానికి గానూ స్థలాన్ని ఏర్పాటు చెయ్యాలని గ్రంథాలయ అధికారిని రత్నమని హౌసింగ్ చైర్మన్ దొరబాబు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ ఛైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి, వైస్ చైర్మన్ లు ఊబా జాన్ మోసెస్, గోకిన సునేత్రాదేవి, కౌన్సిలర్ పిట్టా సత్య నారాయణ, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎం లు తోటకూర సాయి రామకృష్ణ, టి శ్యాంసుందర్, ఉపాధ్యాయులు ఎస్ జాన్ కెనడి, టీవీ సత్యనారాయణ డ్రాయింగ్ ఉపాధ్యాయులు మణికంఠ, బాలమురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాలిక చంటిబాబు, బొడ్డు అంతోని, యార్లగడ్డ రాజేష్ ప్రసాద్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో పూజలు, వనభోజనాలతో పుణ్యఫలం

**– మంత్రి తానేటి వనిత**



**కొవ్వూరు,మేజర్‌న్యూస్:** కార్తీకమాసంలో పూజలు,వనభోజనాలతో పుణ్యఫలం దక్కుతు ందని మన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షిం పబడతాయని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని దొమ్మేరు రోడ్డులో పెరుమాళ్ల ఉమా గార్డెన్‌లో ఆర్య,వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధనకు ఆమె ముఖ్యఅతిథిగా హాజం౯య్యారు. వనంలో ఏర్పాటు చేసిన శివలింగానికి హోంమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్కిడిప్ డ్రా తీసి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ సమాజంలో ఆర్య,వైశ్యులకు సేవా గుణం ఎక్కువని అన్ని దానాలలో ముందుంటారని తెలిపారు. ఆర్యవైశ్యుల్లో పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ చురుకుగా ఉంటారని వారిని వెనకుండి నడిపిస్తున్న పురుషులకు అభినందనలు తెలిపారు. తనకు చిన్ననాటి నుంచి కూడా అటురాజకీయంగాను.ఇటు వ్యక్తిగతం గాను ఆర్య వైశ్యులతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణంలో ఆర్యవైశ్యుల సంఘం వారు తమ ఇష్టదైవం కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణం చేయాలని చిరకాల కోరిక అని చెప్పగా వెంటనే హోంమంత్రి చొరవ తీసుకుని ఆలయ నిర్మాణానికి అనువైన స్థలం కేటాయించడానికి తనవంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోడసకుర్రు రైతు భరోసా కేంద్రంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు రైతు భరోసా కేంద్రంలోపశువిజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించబడింది .ఈ కార్యక్రమంకు అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు పాడి రైతులను ఉద్దేశించి ప్రభుత్వం వారు ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలి అని రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాడి రైతులకి పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా పశు సంవర్ధక అధికారి డా.కొమ్మా వెంకటరావు పాల్గొని రైతులకు పశువులకు టీకాలు, పశువుల దాణా, పశు సంవర్ధక సహాయకుడు ద్వారా అందుతున్న సేవలు, తగు సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ రెడ్డి, సహాయ సంచాలకులు అమలాపురం వారు రైతులకు పశువులలో పాల ఉత్పత్తి మరియు పునరుత్పత్తి గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండలం డా. ఎం.వి.వి.ఎస్.ఎల్. నారాయణరావు మరియు పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే జగన్..

**– ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు**



**గోకవరం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ చేసిన అభివృద్ధిని చూసి వైఎస్ఆర్సిపి కి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం మండలంలో కొత్తపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైయస్సార్సీపి జెండాను ఆవిష్కరించారు. ఇరవై ఐదు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్ ను, మరో పాతిక లక్షల రూపాయలు ఖర్చుతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే చంటిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రజలకు విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్, ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండటం కోసం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా నిర్మిస్తున్నామన్నారు. ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు.రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా పేద, బలహీన వర్గాలకు ప్రభుత్వం చేయూతని ఇస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చూసి రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపికి ఓటు వేసి జగన్ ను ముఖ్యమంత్రి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్,గ్రామ సర్పంచ్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, చింతల అనిల్ కుమార్, పిడిం సతీష్, సింబోతుల శ్రీను అధికారులు ఎండిఓ పద్మజ్యోతి,తాసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సై.. సై.. అంటున్న పందెం రాయుళ్ళు..

– సంక్రాంతికి సై...



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఇప్పటినుంచే సంక్రాంతి బరిలో సై.. సై అంటూ కోళ్లనుపందెం రాయుళ్లు,జాతి కోళ్లను సిద్ధం చేస్తున్నారు.ఇంకా50రోజుల్లో సంక్రాంతి పండుగ రానే వస్తోంది. బరిలో నిలిచేదెవరు? గెలిచేదెవరు? పోలీసులు అడ్డుకుంటారా! అనుమతి ఇస్తారా? ఏం జరుగుతోంది? ఏం జరగబోతోంది? పందేలు కట్టితీరుతా మంటున్న! పందెం రాయుళ్ళు. పందేలు పర్వాలేదు! పందేలు వెనుక దందా ఏంటీ?చూద్దాం ఇంకా 50 రోజుల్లో?దందాతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి ఏది ఏమైనా ఏం తుందో చూద్దాం!మేజర్ న్యూస్ విశ్లేషణ కొద్దిరోజుల్లో...

# రైతుల కళ్లలో ఆందోళన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో నెలకొన్న ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో జిల్లాలో వాతావరణం మారింది.సోమవారం నుండి ఆకాశం మేఘావృతమైంది.మంగళవారం తెల్లవారుజాము నుండి అక్కడక్కడా చిరుజల్లులు కురిశాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నూర్పు చేసిన ధాన్యం నిల్వలకు కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.జిల్లాలో వేల ఎకరాల్లో పండించిన వరి పంటను కోతలను చేపడుతున్నారు. అయితే కోత కోసిన వరి పంటను నూర్పు చేసే సమయంలో చిరుజల్లులు కురవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో రైతుల్లో దిగులు నెలకొంది. ఏ మాత్రం ధాన్యం తడిసినా ఎవరూ కొనుగోలు చేయరని ఆవేదన చెందుతున్నారు. అందుబాటులో ఉన్న టార్పాలిన్లను ధాన్యం నిల్వలపై కప్పి సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో చాలాచోట్ల వరి పంట కోతకు సిద్ధంగా ఉంది.. ఈ సమయంలో అధికంగా వర్షాలు కురిస్తే కొంతమేర నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే వర్షాభావంతో అత్యధిక విస్తీర్ణంలో వరిపైరు ఎండిపోగా.. ఇప్పుడు అకాల వర్షంతో ఉన్న కొద్దిపాటి పంట కూడా దెబ్బతినే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.



# పేదల భూములకు శాశ్వత హక్కు పత్రాలు..

**– రాజానగరం నియోజకవర్గంలో 4831 మందికి గాను 1091 ఎకరాల భూమి పంపిణీ...**
**– లంకభూముల రైతన్నలకు సంపూర్ణ భూ హక్కులు..**
**– దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలకు నేడు పరిష్కారం చూపించాం..**
**– జేసీ.ఎన్.తేజ్ భరత్–ఎమ్మెల్యే జక్కంపూడి రాజా..**

**రాజానగరం/సీతానగరం,మేజర్‌న్యూస్ :** సుదీర్ఘ కాలంనాటి భూ సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతోపాటు నిరుపేదలకు భూమి పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజాలుపేర్కొన్నారు. మంగళవారం సీతానగరం మండలం కాటవరం గ్రామం నందు రాజానగరం నియోజకవర్గానికి సంబంధించి ప్రతి రైతు కుటుంబాలకు వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ, అసైన్డ్ భూములు, ఈనాం భూములు,ఎస్సీ కార్పొరేషన్ భూములు 22 ఏ జాబితా నుంచి తొలగించి భూమిలేని నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కోసమే భూమి పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. బ్రిటిష్ కాలం నాటి వంద ఏళ్లనాటి భూ సమస్య లకు సైతం ఈ ప్రభుత్వంలో పరిష్కార మార్గం చూపిందన్నారు. దశాబ్దాలుగా భూమి అనుభవిస్తున్న వారికే భూ హక్కు పత్రాలను జారీ చేశామన్నారు. మన తూర్పుగోదావరి జిల్లాలో భూమిలేని 1296 మంది లబ్ధి నిరుపేదలకు1025 ఎకరాల అసైన్డ్ భూములను పంపిణీ చేస్తున్న మన్నారు. జిల్లాలో 3182 మందికి 919 ఎకరాల లంక భూములకు హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దశాబ్దలుగా నిషేధిత భూముల జాబితాలోని 1809 మందికి చెందిన 1564 ఎకరాల అసైన్డ్ భూములకు భూమి హక్కులు అందిస్తున్నట్లు జేసీ వివరించారు. నిషేధిత భూముల జాబితా నుంచి అసైనన్డ్ భూములను తొలగించడం, భూమిలేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడం,ఇనామ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడం,ఎస్సీలకు శ్మశాన వాటిక కోసం భూమి కేటాయింపులు చేయడం,లంక భూములకు



పట్టాల పంపిణీలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో 38,432 మందికి 5,500 ఎకరాలు భూమిని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకునట్లు తేజ్ భరత్ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో యావరేజ్ గా ఒక ఎకరం 30 లక్షల రూపాయలు అనుకుంటే 5500 ఎకరాలు గాను 1650 కోట్ల రూపాయల విలువ గల భూమిని మన జిల్లాలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు అనేక రకాల పరిపాలన సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీలకు చాలా కాలం నుండి వారి ఆధీనంలో ఉండి భూమి మీద పూర్తి హక్కు లేక అనేక ఇబ్బందులు పడుతున్న వారందరికీ ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సాహొసపేతమైన నిర్ణయాల వల్ల నిరుపేదలకు పెద్ద ఊరట కల్పించారన్నారు. ముఖ్యంగా గిరిజనులకు సంబంధించి రోపర్ లాండ్స్, బీసీ లకు సంబంధించి ప్రధానంగా సర్వీస్ ఈనాం భూములు, ఎస్సీలకు సంబంధించి అసైన్డ్ మెంట్ భూముల పట్టాల మీద సర్వ హక్కులు కల్పించదన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అందరి సంక్షేమం కోసం ఆలోచించి ఈ రకంగా మేలు చేసిన దాఖలాలు ఉన్నాయా అని జక్కంపూడి రాజా ప్రశ్నించారు? రాజానగరం నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పురుషోత్తం పట్నం ఇరిగేషన్ ప్రాజెక్టు నిమిత్తం రైతులు దగ్గర అడ్డగోలుగా బలవంతంగా భూములు లాక్కుని న్యాయపర మైన నష్ట పరిహారం ఇవ్వకుండా రైతుల మీద అనేక తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టిన దాఖలాలు ఉన్నాయన్నారు. కానీ మన ప్రభుత్వంలో 31.75 లక్షల అక్కా చెల్లెమ్మల కోసం ఉచితంగా ఇళ్ల స్థలాల పట్టాలు అందించే విషయంలో ఎక్కడా ఏ రైతుకు ఇబ్బంది కలగకుండా న్యాయపరంగా డబ్బులు చెల్లించి వారి దగ్గర నుంచి భూములు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దీర్ఘ కాలంగా భూములు కలిగి ఉండి వాటి మీద హక్కులు లేకుండా ఉన్న వారందరికీ సర్వహక్కులు కల్పించి మన ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. నిన్న మొన్నటిదాకా ఒక సామాన్యుడిగా జీవించిన వారిని నేడు పట్టాలు అందించి లక్షధికారులుగా చేశామన్నారు. పేదవాడి జీవితంలో మార్పును తీసుకువచ్చి ధైర్యంగా జీవించే విధంగా భరోసా ఇవ్వగలిగిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది మన జగనన్న ప్రభుత్వమన్నారు. మన నియోజక వర్గంలో 4832 మందికి గాను వివిధ భూముల కింద దాదాపు 1100 ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. లంక భూములకు సంబంధించి బి మరియు సి క్లాస్ ల పరిధిలో భాగంగా 1488 మందికి గాను 274 ఎకరాల భూములను అందించడం జరిగిందన్నారు. గతంలో లంక భూములు ఒక సంవత్సరానికి మాత్రమే లీజు కు ఇస్తే నేడు జగనన్న ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలకు ఇవ్వడం జరుగుతుందని దీని కారణంగా ఎస్సీ సొసైటీలో ఉన్న సభ్యులకు పూర్తిగా లబ్ధి చేకురే విధంగా హక్కులను ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జోష్న జడ్పిటిసి చల్లమల్ల వెంకటలక్ష్మి సుజీరాజు, కన్వీనర్ గంట శ్రీను,కరుటూరి హరిబాబు,కొండ్రపు ముత్యాలు డాక్టర్ బాబు వైస్.ఎంపీపీలు మదన బాబు సురేష్ రాజు,గెద్దాడ త్రిమూర్తులు అంబటి రాజు మద్దాల కొండలరావు గణేశుల పోశయ్య రమాదేవి వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల పుస్తకాలను ఉపయోగించుకుని యువత ఉద్యోగాలు సాధించాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలలోని పోటీ పరీక్షల పుస్తకాలను ఉపయోగించుకుని యువత ఉద్యోగాలు సాధించాలని పెద్ద బ్రహ్మదేవు ఎంపీటీసీ మలకల సూరిబాబు అన్నారు. సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ముగింపు సభ పెద్ద బ్రహ్మదేవం గ్రంథాలయ శాఖ అధికారి సి మణి కుమారి అధ్యక్షతన నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎంపీటీసీ సూరిబాబు మాట్లాడుతూ గ్రంథాలయాలు వినియోగించుకోవడం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని అబ్దుల్ కలాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి వారు గ్రంథాలయాల ద్వారానే విజ్ఞానం సంపాదించారని అన్నారు. పెదబ్రహ్మదేవం గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలు ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలని అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్ శివప్రసాద్, టి వెంకన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పెదబ్రహ్మదేవం శాఖ గ్రంథాలయ అధికారి సి.మణి కుమారి వందన సమర్పణ చేశారు.

## జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలకు కేటిసి స్కూల్ విద్యార్థిని ఎంపిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా చిట్వేల్ నందు ఈ నెల 18,19,20 తేదీలలో అండర్ –14 బాలబాలికల 67వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ టోర్నమెంట్ నందు కె. టి. సి విద్యార్థిని బీరం. లాస్య విశేష ప్రతిభను కనుపరిచినందుకు జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు స్కూల్ కరస్పాండెంట్ , సెక్రటరీ సోడాదాసి సౌమ్య సుమలత తెలిపారు.ఈ సందర్భంగా సామర్లకోట మండల విద్యాధికారి–1 వై. శివ రామకృష్ణయ్య మరియు మండల విద్య శాఖాధికారి–2 పి. పుల్లయ్య, స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు రాంబాబును విద్యార్థినిని స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు.

## ఓవర్ లోడు ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**– రూల్స్ తప్పనిసరి పాటించాలి**
**– రేఖపల్లిలో ఆటో డ్రైవర్లతో ఎస్సై వెంకటేష్**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** మండలంలోని వాహన దారు లు, వాహనాలు నడిపే సమయంలో అతివేగంగా నడిపిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించిన అట్టి వారిపై కఠిన చర్యలను తీసుకుంటామని, వరరామ చంద్రాపురం ఎస్సై వెంకటేష్, ఆటోడ్రైవర్లును హెచ్చరి ంచారు. మంగళవారం మండల కేంద్రంరే ఖపల్లిలో నిర్వహించిన ఆటోయూనియన్, ఆటో యాజమానులతో ఆయన అవగాహన కల్పించారు. ఇప్పటికే అలా వ్యవహరించిన వాహనదారులపై ఎఫ్.ఐ.ఆర్‌లు నమోదు చేయటం కూడా జరిగిందని. ఈసందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇకపై వాహనదారులు జాగ్రత్త వహించాలని ఆయన హెచ్చరిం చారు. అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి నడిపినా సరైన రికార్డులు బండి లైసెన్సులు లేకపోయినా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ శ్రీను, ఆటో యూనియన్ యాజమాన్యం ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**– వెలమ లక్ష్మణరావు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ**
**మత్స్యకారులకు అండగా ఉంటా : మేడపాటి షర్మిలారెడ్డి**
**– మత్స్యసంపద పెంచాలి : మాజీ ఎమ్మెల్యే రౌతు**
**– ఆరోగ్యానికి మేలుచేసే చేపలు : మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్యకారసంఘంకన్వీనర్ వెలమ లక్ష్మణరావు,వెలమ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం మత్స్యకారులకు దుప్పట్లు పంపిణీ చేశారు.గోదావరిగట్టు పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న పద్మావతి ఘాట్‌లో జరిగిన ఈ కార్యక్ర మంలో రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ముఖ్య అతిథులుగా పాల్గొని మత్స్యకారులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షర్మిలారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా ఉంటామని, వారికి ఎప్పుడు ఏఅవసరం వచ్చినా సాయం చేస్తామని చెప్పారు.జగనన్న ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ దేశంలో 40 కోట్లమంది మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గోదావరి నదిలో చేప పిల్లలను వదిలి మత్స్య సంపద పెరగడానికి తమ వంతు కృషి చేసినట్లు చెప్పారు.మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ చేపలు తినడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారని, అందుకే మత్స్య సంపద మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో మత్స్యకారులకు వలలు బోట్లు ఇచ్చిన విషయాన్ని ఆదిరెడ్డి గుర్తు చేశారు.కార్యక్రమంలో వెలమ లక్ష్మణరావు, లక్ష్మి దంపతులు, గోదావరి బెస్త శాండ్, క్వారీ బోట్స్ మెన్,ఫిషర్ మ్యాన్ కోఆపరేటివ్ సొసైటీ, గోదావరిమాత శాండ్, క్వారీ మహిళా మత్స్య సహకార సంఘం, గోదావరి బెస్తమహిళాసహకారసంఘం(జాంపేట) నాయకులు పాల్గొన్నారు.వారిలో సంఘం అధ్యక్షుడు కంచి ప్రభాకరరావు, కార్యదర్శిఅడగడపవీరబాబు,సోమాలసత్యనారాయణ, ఎం.అప్పల రాజు,అక్కల మధుకృష్ణ,అక్కల రమణ,ఇండి పెద్దిరాజు,బి.ధనలక్ష్మి,లోగి శివ, గణపతి,లోగి రమేష్,పేరిబోయిన రాము తదితరులు ఉన్నారు.

# జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీను బలోపేతం చేయ్యాలి



**– యువతను పెద్ద ఎత్తున జె ఆర్ సి, వై ఆర్ సి సభ్యులుగా చేర్చాలి**
**– సమాజానికి మేలు చేసే అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యం చెయ్యాలి**
**– ప్రతి నెలా కనీసం రెండు కార్యక్రమాలు చేపట్టాలి**
**– జెసి ఎన్. తేజ్ భరత్ – డిఆర్వో జి. నరసింహులు**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేసేందుకు విద్యా సంస్థలను, విద్యార్థి విద్యార్థులను యువతను సభ్యులుగా చేర్చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెడ్‌క్రాస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ ద్వారా ఫస్ట్ ఎయిడ్ అవగాహన కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య శాఖ, బ్లడ్ డొనేషన్, ప్రకృతి విపత్తులు, సమాజ సేవా కార్యక్రమాలలో డిగ్రీ, ఇంటర్, పాఠశాల విద్యార్థులు ద్వారా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని పేర్కొన్నారు. జెఆర్‌సి,వైఆర్‌సి సభ్యులుగా ప్రతి విద్యార్థి నుంచి రూ.20 లు వసూలు చేసి సభ్యత్వం కల్పించాలని కోరారు. ఆక్రమంలో అయా విద్యా సంస్థలు కూడా రూ.300లు చెల్లించి రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. మరింత సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సమాజంలో చైతన్యవంతమైన కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చెయ్యాలని తేజ్ భరత్ తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ కార్యకలాపాలు మరింత వేగవంతం చేసేందుకు సబ్ కమిటీ లను ఏర్పాటు చేసిన దృష్ట్యా రానున్న రోజుల్లో ఆమేరకు కమిటీ లు పని చెయ్యాలని కోరారు. డిఆర్వో జీ.నరసింహులు మాట్లాడుతూ, ప్రతి నెలా రెడ్ క్రాస్ ద్వారా ప్రతి నెల కనీసం రెండు కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సంస్థాగతంగా రెడ్ క్రాస్ యూనిట్‌ను పటిష్ట స్థితిలోకి తీసుకుని వచ్చేందుకు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్స్ ఆర్‌కె రామచంద్రరావు, టి.సునీత, రెడ్ క్రాస్ సభ్యులు వైస్ చైర్మన్ డా.దాల్ సింగ్, సభ్యులు డా.మహాలక్ష్మి, లంకా సత్యనారాయణ, జిల్లా విద్యా అధికారి ఎస్.అబ్రహం,డిఎంహెచ్‌వో డా కె. వేంకటేశ్వర రావు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఖండవల్లి యూనియన్ బ్యాంక్‌లో అవతవకలపై డ్వాక్రా మహిళల ఆందోళన



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామానికి చెందిన కిరణ్మయి గ్రూపులో అవకతవకలపై గత రెండు నెలలుగా వివాదాలు ఉండటం దానిపై అధికారులు ఎంక్వైరీ చేసి నిధులు దుర్వినియోగం అయినట్లు నిగ్గు తేల్చడం సదరు నిధులను జమ చేయమని అధికారులు డ్వాక్రా సిఐ చుట్టూ తిరగడం ఇదంతా ఒక ఎత్తైతే వివాదాల్లో ఉన్న కిరణ్మయి గ్రూప్‌కు ఏ డాక్యుమెంట్లు లేకుండా లోన్ మంజూరు చేసిన ఖండవల్లి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జయరాజు నిర్వాకంపై ఖండవల్లి డ్వాక్రా మహిళలతో సహా పెరవలి మండల ప్రజా ప్రతినిధులు అవాక్కయ్యారు. కిరణ్మయి గ్రూపుకు సంబంధించి జరిగిన అవకతవకులపై గతంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు శ్రీనిధి మేనేజర్ రాజమండ్రి వారు వచ్చి ఖండవల్లి గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టి తొమ్మిది లక్షల రూపాయలు అవకతవకలు జరిగినట్లు గుర్తించి ఆ సొమ్మును ఆ గ్రూపు సిఏ నుండి రికవరీ చేయాలని సదరు సీఏ పై కేసు పెట్టాలని రికమండు చేయటం అందరికీ తెలిసిందే . ఇదే విషయంపై నెల క్రితం జరిగిన పెరవలి మండల సర్వసభ్య సమావేశంలో వాడివేడిగా చర్చ జరగడం సదరు సిఏ వద్ద నుండి దుర్వినియోగం అయిన సొమ్ము రికవరీ చేయకుండానే ఆమెకు రెండు నెలల జీతం ఆమె ఖాతాలో వేయటం పట్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాంప్రసాద్ తో సహా ప్రజాప్రతినిధులందరూ పెరవలి ఏపీఎం నాగరాజు పై ఆగ్రహ వేషాలు వ్యక్తం చేయటం అందరికీ తెలిసిందే. ఒకపక్క ఇంత గొడవ జరుగుతున్నప్పటికీ సదరు కిరణ్మయి గ్రూపు వారు డ్వాక్రా లోను నిమిత్తం బ్యాంకు వారికి అర్జీ పెట్టుకోవడం బ్యాంకు మేనేజర్ ఏ విధమైన విచారణ లేకుండా దాక్యుమెంట్లు లేకుండా పై అధికారుల రికమండేషన్ లేకుండా సదరు గ్రూపు కి లోను మంజూరు చేయటం జరిగిందని ఈ విషయంపై ఏపిఎం నాగరాజును సిఏ రమేష్ ను వివరణ అడగ్గా తాము కిరణ్మయి గ్రూపుకు లోన్ ఇవ్వమని ఎటువంటి రికమండేషన్ లు ఇవ్వలేదని తెలియజేశారు. ఇది ఇలా ఉండగా వివో వన్ లో పోతుల సుబ్బలక్ష్మి ప్రెసిడెంట్ సరస్వతి సి ఏ లకు సంబంధించిన చెక్కు ను వివో 7 కు బదలాయించారు. ఆ గ్రూప్ సిఏ లోగడ అవినీతికి పాలుపడ్డ కిరణ్మయి గ్రూపు కావడం గమనార్హం దీనిపై ఖండవల్లి యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ జయరాజును ఒక గ్రూపుకు సంబంధించిన చెక్కును వేరే వాళ్లకు మంజూరు చేయటం సాధ్యమా అని వివరణ అడుగగా జరిగిన పొరపాటుని తాను పరిశీలిస్తానని చెప్పుకొచ్చారు . కిరణ్మై గ్రూపు లోనుకు సంబంధించి డాక్యుమెంటేషన్లు లేకపోవడం నిజమేనని అయితే లోన్ మంజూరు చేసాం కానీ వారి అకౌంట్లోకి బదలాయించలేదని వెంటనే సరిచూసి నిర్ణయం తీసుకుంటానని ఆయన తెలియజేశారు ఈ లోన్లకు సంబంధించి రెండు నెలలుగా తాము అనేక ఎంక్వయిరీలు ఎదుర్కొన్నామని అనేక బాధలు పడుతున్నామని తమ బాధలకు విముక్తి ఎప్పుడు కలుగుతుందో అని ఖండవల్లి డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.

## 'వై ఎ.పి. నీడ్స్ జగన్' కార్యక్రమంలో దవులూరి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం కట్టమూరులో వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు డిస్‌ప్లే బోర్డును రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 14సం.లు పరిపాలన చేసిన తెలుగుదేశం పార్టీ వలన రాష్ట్ర ప్రజలకు ఏ విధమైన మేలు జరగలేదని, ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రతీ గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ సచివాలయ భవనాలు, నాడు–నేడు ద్వారా అభివృద్ధి చెందిన ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులే నిదర్శనమని ఆయన తెలిపారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా సిఎం జగన్మోహన్‌రెడ్డే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఎంపిపి పెంకే సత్యవతి, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఉప సర్పంచ్ బందారు చంటిబాబు, ఎంపిటిసిలు నల్లల సూర్యకుమారి గోవిందు, ఉప్పిడి ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యురాలు ఏలేటి అనంతలక్ష్మీ, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి, రాధాకృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు కోరికలు తీర్చే స్వామి - ఆంధ్ర శబరి అయ్యప్ప స్వామి



**– కుసుమంచి శ్రీనివాసు గురుస్వామి**

**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం శంకవరం మండలంలోని సిద్ధివారిపాలెంలో అనతి కాలంలోనే ఆంధ్ర శబరిమలై ప్రసిద్ధి చెందింది.అయ్యప్ప స్వామి ఆలయాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి పరచడంలో కుసుమంచి శ్రీనివాస్ గురుస్వామి ఎంతో వ్యయ ప్రయాసనాలకు ఓర్చి మందిర నిర్మాణాన్ని చేపట్టారు .భక్తుల కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ఆంధ్ర శబరిమలై స్వామి ప్రసిద్ధి చెందారు.దీంతో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు కార్తీక మాసంలో తండోపతండాలుగా వస్తుంటారు. సుమారు18 కొండల మధ్య ఆహ్లాదకరమైన ప్రకృతి వనంలో వెలిసిన అయ్యప్ప ఆలయాలను మూడు చోట్ల భక్తులు దర్శనాలు చేస్తుంటారు.కిలకిల పక్షులు రాగాలతోను, జలజల పారే సెలయేర్లతో చుట్టూ అలుముకొని ఉన్న ప్రకృతి గిరిలు భక్తులును ఆకర్షిస్తాయి.ప్రశాంతమైన ప్రకృతి ఒడిలో అయ్యప్ప వెలిశారు.కార్తీక మాసంలో సోమవారానికి మరింత విశిష్టత ఉందని శివనామస్మరణతో భక్తులకు మంచి జరుగుతుందని శ్రీనివాస్ స్వామి అన్నారు. కొందరు భక్తులు కార్తీక మాసంలో పాదయాత్రగా సిద్ధ పుణ్యక్షేత్రంలో గల అయ్యప్ప స్వామిని దర్శించుకుని తరిస్తారని అన్నారు.భక్తులకు నిత్య అన్నదానము మరియు ఆలయం మర్యాదలతో భక్తులను స్వాగతిస్తూ ఆహ్వానం పలుకుతారు.దర్శనానికి వచ్చిన భక్తులకు శ్రీనివాస్ గురు స్వామి బృందం అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుంటారు.

## రూరల్ పర్యాటక రంగం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**– తూర్పు గోదావరి జిల్లా ఔత్సాహికులకు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం**
**– వి.స్వామి నాయుడు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపికకుగానూ 2024 ఏడాదికి పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తులు ద్వారా ఆహ్వాని స్తున్నట్లు జిల్లా పర్యాటక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. స్వామి నాయుడు మంగళ వారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈమేరకు తూర్పు గోదావరి జిల్లాలో వ్యవసాయ పర్యాటకం, బాధ్యాతాయుత పర్యాటకం, వారసత్వ పర్యాటకం, కళాఖండాలు, శక్తివంతమైన గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, ఆరోగ్య రంగాలకు సంబంధించిన వారు దరఖాస్తు చేసుకుందుకు అర్హులుగా స్వామి నాయుడు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులను వెబ్ సైట్లో ఆన్ లైన్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. బెస్ట్ రూరల్ టూరిజం విలేజెస్ గా ఎంపికైన గ్రామాలకు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పురస్కారాలు అందజేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని వివరాలకు , 63099 42025 , 9121725757 నెంబర్లను సంప్రదించాలని జిల్లా పర్యాటక అధికారి పి. వెంకటాచలం విజ్ఞప్తి చేశారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం,
22 నవంబర్ 2023


## సచివాలయాలకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలి -సర్పంచ్ల డిమాండ్



**కూనవరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు గ్రామపంచాయతీలకు పెట్టినపేరు సచివాలయం ప్రస్తుతం సచివాలయం పరిపాలనకు ఆఫీస్ మెంటెన్స్ కర్చులలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చెయ్యడం మానేసి అలాగే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా గ్రామపంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసింది. పేరుకు సచివాలయంలో ముఖ్యమంత్రి జగన్ గారి పోటో పరిపాలనను స్తంబించే విధంగా విద్యుత్ కనెక్షన్లు కట్ చేసి జగన్ పాలన ఎలా వుందో తెలుసుకొండి అన్నట్టు విద్యుత్ శాఖ అధికారులు వారి తడాఖా ఏంటో చూపించారు. దీని విషయంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రినిధులు శ్రద్ద తీసుకోవాలి.కూనవరం మండలంలో వైసిపి నాయకులు చేస్తున్న పార్టీ ప్రచారంలో జగన్న మళ్ళీ రావాలి .అనేవారు ఈ విధమైన చర్యలు కనిపించక పోవడం సిగ్గు చేటు ఇదేకాదు గ్రామాల్లో రేషన్ బియ్యం లబ్ధి దారులు కు కొంత మందికి రేషన్ బియ్యం ఎగొడుతున్న వైసిపి నాయక్‌కు కనిపించటం లేదు.ఏదీ ఏమైనా సచివా లయాలో విద్యుత్ కనెక్షన్లు పెట్టకపోతే సర్పంచులు ఎంపీటీసీ లు వార్డ్ మెంబర్లతో కలిసి సీపీఎం పార్టీగా పోరాడటం చేస్తామని హెచ్చరించారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందించిన మంత్రి తానేటి వనిత



**కొవ్వూరు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత లబ్ధిదారులకు అందజేశారు. మంగళవారంకొవ్వూరులో క్యాంపు కార్యాలయంలో రెండు కుటుంబాలకు 2లక్షల 70 వేల రూపాయల విలువ గల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయ నిధి అభయహస్తం అందిస్తూ వారికి కొండంత అండగా జగనన్న ప్రభుత్వం నిలుస్తున్నదన్నారు. జగనన్న ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆపన్న హస్తం అందిస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, హోంమంత్రి తానేటి వనితల అందించిన సాయం ఎప్పటికీ మరిచిపోలేమని బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా పభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

- మహిళలు, లబ్ధిదారులు, విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా పథకాలపై అవగాహన ముఖ్యం
- అర్హత కలిగి ఉండి ఇంకా పథకాలు పొందని వారిని గుర్తించడం ముఖ్య ఉద్దేశ్యం
- పాఠశాలలో కూడా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి
- కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది
- జిల్లాలో నవంబర్ 25 నుంచి జనవరి 26 వరకు రూట్ మ్యాప్ సిద్ధం
- జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఆహ్వాన, ఉత్సవ్, సాంస్కృతిక కమిటీలు
- కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సందర్భంగా ఎన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోంది, అందులో ఎంతమంది ప్రయోజనం కలిగింది, ఇంకా ఎంత మంది అర్హులు కలిగి ఉన్నారో తెలుసుకోవడం ముఖ్య ఉద్దేశ్యం అని కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారి/ కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ మాధవీలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముందస్తు ప్రణాళికపై డిప్యూటీ సెక్రెటరీ ప్రియాంక్ చతుర్వేది ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్ట చివరి లబ్ధిదారుని వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి కృషి చేయాలని కోరారు. తొలుత జిల్లాలోని వివిధ శాఖలలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల శాఖల వారీగా



ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారుల వివరాలు, ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారులు, వారి వద్ద నుండి అందిన అర్జీల సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంచార ప్రచార వాహనాన్ని కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.

ఈ యాత్ర కార్యక్రమంలో లబ్ధిదారులు , మహిళలు, విద్యార్థుల భాగస్వామ్యం చాలా కీలకమన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలను సమీకరించడంలో, చైతన్య పరిచేలాఅధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. జనధన్, పారిశ్రామిక, ఉజ్వల్, హౌసింగ్, స్వమిత్వ సర్వే పై ఆరా తీశారు. పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్పిజి కనెక్షన్లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య మొదలైన ప్రాథమిక సౌకర్యాలు, తదితరాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ సేవలు ఉండాలని స్పష్టం చేశారు. ఆమేరకు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి వాటిని ఆచరణ పరిచే విధంగా అడుగులు వేయాల్సి ఉంటుందన్నారు.రాష్ట్రంలో అర్హత కలిగిన చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా సంబంధిత కృషి చేయాలని, ఆమేరకు ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం కోసం " వికసిత్‌సంకల్పయాత్ర " ప్రధాన ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించడానికి ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. వికషిత్ భారత్ సంకల్ప యాత్రకు చెంది జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఆహ్వాన, ఉత్సవ్, సంస్కృతికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. నవంబర్ 25 నుంచి 2024 జనవరి 26 వరకు క్షేత్ర స్థాయిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆ క్రమంలో భాగంగా వివిధ స్థాయిలో నోడల్ అధికారిని నియమించడం తో పాటు ఆహ్వాన కమిటీ సభ్యులు ప్రచార వాహనాన్ని స్వాగతం పలికి అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దృశ్య విజ్ఞాన ప్రదర్శనలు,సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు కేటాయించిన రెండు ప్రచార వాహనాలు ద్వారా మొత్తం 300 గ్రామ పంచాయతీల లో ప్రచార వాహనం తిరిగేలా రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా మానవ వనరులు సంవృద్ధిగా ఉన్నాయని, ఆ మేరకు సచివాలయ , వాలంటీర్ ద్వారా ప్రతి ఒక్క గృహాన్ని సందర్శించి ఆమేరకు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, ప్రజలను భాగస్వామ్యం చెయ్యడం జరుగుతుందని అన్నారు.

## పోచవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ



**కూనవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం, కూనవరం మండలంలో పోచవరం సచివాలయంలో పరిధిలో గల గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్సీ అనంతబాబు, గౌరవ ఎమ్మెల్యే ధనలక్ష్మి గ్రామలలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో మన ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదుఎంత వచ్చిందో కూడా తెలియజేశారు. రానున్న కాలంలో కూడాఈ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారికి , సరిచేసి, అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, మండల కన్వీనర్, ఎంపీపీ ,జడ్పిటిసి , ఎంపిటిసి లు, సర్పంచులు సొసైటీ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ లు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారదులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు,ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థులకు ఉద్యోగాలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య గ్లోబల్ బిజినెస్ మేనేజ్మెంట్ స్కూల్‌కు చెందిన ఐ.ఎం.బి.ఏ, మరియు ఎం.బి.ఏ. విద్యార్థులు ఏసియన్ పెయింట్స్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించారు అని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. ఎన్.సుగుణ రెడ్డి తెలిపారు. ఏసియన్ పెయింట్స్ సంస్థ ప్రతినిధులు వ్రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించి అందు ప్రతిభ కనబరిచిన డి.వి.పి. సాయి వీర కుమార్,డి.వంశీ శ్రీధర్,కె.రామచంద్ర వంశీ రెడ్డి, పి.వెంకటాచలం,కె.వి.ఎస్.కుమార్,ఎం.వి.వి.చైతన్య, మరియు టి.నవీన్‌లు 7.8 లక్షల వార్షిక వేతనంతో కొలువులు సాధించారని డా.సుగుణరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండి ప్లేసెమెంట్ ట్రైనింగ్, మరియు పరిశ్రమలకు అవసరమగు మెళుకువలను, టెక్నికల్ శిక్షణ ఇవ్వడం వల్ల మెరుగైన ఫలితాలను సాధించడం జరుగుతుంది అని ఉద్యోగాలు సాధించడం కష్టతరమవుతుంది నేటి తరుణంలో ఆదిత్య విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన తమ సత్తా చాటుతున్నారు. అందుకు తమ ఆదిత్య సంస్థ నిష్ణాతులైన ఉపాధ్యులు, నిపుణులు, పారిశ్రామిక వేతలచే సదస్సుల నిర్వహణ ద్వారా, పరిశ్రమల సందర్శన ద్వారా నైపుణ్యాభివృద్ధి కొరకు శిక్షణ ఇస్తూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న కారణంగా మెరుగైన ఫలితాలు పొందడం జరుగుతుందని వివరించారు. ఇందుకు సహకరించినఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ విజయ భార్గవి,విభాగాధిపతి డా.ఎం.గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సారా బట్టీపై దాడి,
## 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

– వ్యక్తి అరెస్ట్, ఇరువురు పరార్ – సీఐ బాజీ లాల్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని అక్రమంగా నిర్వహిస్తున్న సారా బట్టి పై దాడులు నిర్వహించి 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని వంతల నాగేశ్వరరావు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కే బాజీ లాల్ తెలిపారు. మంగళవారం వారికి వచ్చిన సమాచారం మేరకుబడదనాం పల్లి పంచాయతీ లక్కవరం పాడు గ్రామ శివారు రిజర్వు ఫారెస్ట్ లో రాజుపేట గ్రామానికి చెందిన నాగేశ్వరావు అనే వ్యక్తి రహస్యంగా నిర్వహిస్తున్న సారా బట్టి పై దాడులు నిర్వహించి 11 డ్రమ్ము లో సారాయి కాచుటకు సిద్ధంగా ఉంచిన800లీటర్ల బెల్లపు ఊటను మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేసి నాగేశ్వరావును అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించ నున్నట్లు సిఐ తెలిపారు. బట్టి నిర్వహిస్తున్న మరో ఇరువురు వ్యక్తులు పరారైనట్లు ఇందు నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మండలంలో ఎవరైనా సారాయి, గంజాయి ట్రాన్స్ఫర్ట్ చేసిన క్రయవిక్రయాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇదివరకు సారా కేసులో జైలుకెళ్లి వచ్చిన తర్వాత అదే పని చేసి పోలీసులకు పట్టుబడినట్లు అయితే వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ బాజీ లాల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడిలో ఎస్సై ఎస్.వెంకయ్య, ఏఎస్ఐ సత్యనారాయణ,ఇంటిలిజెన్స్ హెచ్ సి దుర్గారావు,పి సీలు చందర్రావు, డి వివి రమణ, పెద్ద, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

# దేశంలోనే చేపలు & రొయ్యల ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపలు మరియు రొయ్యల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగ్రామిగా వున్నదని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత, ఎంపి మార్గాని భరత్ రామ్‌లు అన్నారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఈరోజు తూర్పు గోదావరి జిల్లా , రాజమహేంద్రవరం రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామం, కంచర్ల లైన్ రేవులో కడియం మత్స్య విత్తన క్షేత్రం లో ఉత్పత్తి చేసిన 29.83 లక్షల చేప పిల్లలు విడుదల చెయ్యడమైనది. అలాగే బోట్స్ మెన్ అండ్ ఫిషెర్మెన్ మత్స్య సహకార సంఘం లిమిటెడ్ నెం.బి.1105, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్ సంఘం వారు 5 లక్షల స్కాంపి రొయ్య పిల్లలను వారి సొసైటీ తరపున కలెక్టర్, ఎంపి వారి చేతుల మీదుగా గోదావరి నదిలో విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, ఈ చేప, రొయ్య పిల్లల విడుదల వలన గోదావరిలో మత్స్య సంపద పెంపొందింపబడి గోదావరి పరివాహక ప్రజలు మంచి ప్రోటీన్ గల చేపలు, రొయ్యలు ఆహారం విరివిగా లభించుటకు అవకాశం కలదన్నారు. అలాగే గోదావరి నది పై చేపల వేట సాగిస్తునటువంటి 5000 కుటుంబాలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుచున్నట్లు తెలిపారు. చేపల మార్కెటింగ్ ద్వారా 3500 కుటుంబాలు పరోక్షంగా ఉపాధి పొందుచున్నారన్నారు. ఆక్వా రైతు లకు ఒక యూనిట్ విద్యుత్తును రూ.1.50 పైసలకు ప్రభుత్వం ఇవ్వడం జరుగు తుందని దీనివలన ఆక్వా రంగం సుస్థిరత సాధిస్తుందని తెలిపారు. జిల్లాలో4,500 ఎకరాల విస్తీర్ణం గల 67 మైనర్ ఇరిగేషన్ చెరువులు మత్స్య సహకార సంఘాలకు నామమాత్రం లీజుకు ఇచ్చుట ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపియున్నారు. చేప పిల్లలు మరియు రొయ్య పిల్లల విడుదల వలన మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు బాగుంటాయని, పి.జి.యు.జి స్టూడెంట్స్ ఇంటర్న్ షిప్‌లో కడియం మత్స్య విత్తన క్షేత్రం లో తయారుచేసిన నాణ్యమైన చేప పిల్లలను వారే గోదావరిలో విడుదల కార్యక్రమం పాల్గొనుట చాలా మంచి పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా 29.83 లక్షల చేప పిల్లలు గోదావరిలో విడుదల చేయడమైనది. అలాగే ధవళేశ్వరం మత్స్య సహకార సంఘం సభ్యులు 5 లక్షల స్కాంపి రొయ్య పిల్లలు గోదావరిలో విడుదలకు ఏర్పాటు చేయుట ద్వారా మత్స్య సంపద సుస్థిరతకు వారి యొక్క అంకితభావం ఆదర్శమని పేర్కొన్నారు. కొత్త రకాలు ఏమైనా గోదావరి జలా లలో పెరుగుటకు అవకాశం గల వాటిని కూడా భవిష్యత్తులో కడియం విత్తన క్షేత్రంలో తయారుచేసి విడుదల చేయుట జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ మత్స్య పరిశ్రమ దినదినాభివృద్ధి చెందే ముఖ్యమైన పరిశ్రమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించబడుచున్నది. ఈ మత్స్య పరిశ్రమ పై రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాలు నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు అందుబాటులో తీసుకుని రావడం జరుగుతుందని ఇందులో భాగంగా "సీ కేజ్ కల్చర్" ముఖ్యమైనవి అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా భూమి మీద గల 75% నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించు కొనుట ద్వారా ప్రజలందరికీ మత్స్య అనుబంధ ఆహార పదార్థాలను వలన ప్రోటీన్ భద్రత చేకూరుతుందని తెలిపారు. వాటి వినియోగం పెరగడం పై మరింత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాగా పనిచేసిన మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ లను, ఫీల్డ్ స్టాఫ్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వి. కృష్ణారావు , అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ దిల్షాద్ , మాజీ రూడా చైర్ పర్సన్ ఎమ్. షర్మిలా రెడ్డి, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ లు యస్.బి. గణేశ్వర రావు, డి.గోపాలరావు మరియు మత్స్య శాఖ సహాయ తనిఖీ అధికారులు వి.దేవానందం, కే.హరీష్ , పి. కృష్ణవేణి , గ్రామ మత్స్య సహాయకులు, రైతులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అసమర్ధత వల్లే నియోజకవర్గంలో రోడ్లన్నీ అద్వాన్నం

- యల్లమిల్లి గండేపల్లి సింగరంపాలెం రోడ్డు లో నాలుగు కిలోమీటర్ల పాదయాత్ర చేసి నిరసన తెలియజేసిన జ్యోతుల నెహ్రూ
- జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతల ఆంధ్రప్రదేశ్‌గా మారింది...



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతలప్రదేశ్ గా మారిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు.తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ ఆద్వర్యంలో జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు జనసేన, టిడిపి నాయకులకు తో కలిసి గండేపల్లి మండలం యల్లమిల్లి అడ్డరోడ్డు వద్ద నుండి గండేపల్లి శివారు సింగరంపాలెం రోడ్డు వరకు నాలుగు కిలోమీటర్ల పాదయాత్ర చేసిఅధ్వానంగా ఉన్న రోడ్లు పరిస్థితిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లపై టిడిపి జనసేన సంయుక్తంగా నిర్వహిస్తున్న గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారి ఇది కార్యక్రమంలో భాగంగా మూడోరోజు గండేపల్లి మండలంలో నిర్వహించామని పెద్దాపురం మండలం గండేపల్లి మండలం కోరుకొండ, గోకవరం మండలాలకు అతి ముఖ్యమైన లింకు రోడ్డుగా ఉన్న ఈ రోడ్డు అద్వాన్న పరిస్థితిలో ఉందని దీనిని వెంటనే మరమ్మతులు చేసి ప్రజల ను ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టామని ఈ అసమర్ధ ఎమ్మెల్యే వల్లే ఈరోజు నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని ఎన్నికల ముందు ఐదు కోట్ల రూపాయలు కేటాయించి నియోజకవర్గం లోని రోడ్లన్నీ గుంతలు ,గొయ్యలు పుట్చాలని కోరారు. అదే విధంగా ఈ రాష్ట్రంలో 1200 కోట్ల రూపాయలు ఈ ముఖ్యమంత్రి కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక మరమ్మతులు చేయవచ్చని అన్నారు. ప్రతి మంగళవారం నువ్వు తీసుకువచ్చే రిజర్వ్ బ్యాంక్ అప్పులో 1200 కోట్ల రూపాయల కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక రిపేర్లు పూర్తవుతాయని ఎన్నికల ముందు ఈ కార్యక్రమం తీసుకుని మీరు ఓట్లు కోసం రావాలని, ఎన్నికల ప్రచారం రావాలని డిమాండ్ చేసిన జ్యోతుల నెహ్రూ లేదంటే రేపు రాబోయే జనసేన, టిడిపి సంకీర్ణ ప్రభుత్వంలో రోడ్లన్నీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, వెలమాటి కాశి, య ర్రంశెట్టి బాబ్జి, శీలామంతుల వీరబాబు, చాగంటి సత్యనారాయణమూర్తి, కంటిపూడి సత్యనారాయణ, బోండా శ్రీనుబాబు, కుంచే రామకృష్ణ, కుంచే కోటి, మాదిరెడ్డి కృష్ణ, కందుల కొండయ్య చౌదరి, పాలచర్ల సత్యనారాయణ,ఆళ్ల సత్తిబాబు రెడ్డి సుబ్బారావు ఉప్పలపాటి సత్తిబాబు, కుక్కల రమేష్ ,కుక్కల సురేష్, జనసేన పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, బాల సతీష. బోళ్ల ప్రతాప్ చౌదరి, దిడ్డి శ్రీను కాటేపల్లి భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ దాడుల్లో 5 డోమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :**మంగళవారం ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏ.సురేష్ బాబు ఆద్వర్యంలో తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పట్టణములోని జాంపేటలో గల షాపింగ్ కాంప్లెక్స్ నందు గల సలాం రెస్టారెంట్ నందు డోమెస్టిక్(గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుచున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా సదరు రెస్టారెంట్ నందు 5 డోమెస్టిక్(గృహ) సిలిండర్లును గుర్తించటమైనదని, సదరు డోమెస్టిక్(గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా రాజమహేంద్రవరం(అర్బన్) వారు సదరు 05 డోమెస్టిక్(గృహ) సిలిండర్లును స్వాధినపర్చుకొని, సదరు రెస్టారెంట్ ఓనర్ అయిన బిస్మిల్లా ఖాన్, తండ్రి : ముక్తర్అలీ ఖాన్ వారి పై చట్టం 1955 (సరఫరా & పంపిణీ నియంత్రణ) ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేసియున్నారు. ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏ సురేష్ బాబు మాట్లాడుతూ డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించియున్నారు. ఈ తనిఖిలలో కార్యాలయ సబ్-ఇన్స్పెక్టర్ జగన్నాధరెడ్డి , వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ లోవకుమార్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

## తాతపూడి అశోక్‌కు పిహెచ్.డి ప్రదానం



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న తాతపూడి అశోక్ కు నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు పిహెచ్.డి ప్రదానం చేసారు. మంగళవారం యూనివర్సిటీలో వీసీ ఆచార్య కె.పద్మరాజు తాతపూడి అశోక్‌కు పిహెచ్.డి అవార్డును అందజేసి శుభాకాంకలను తెలియజేసారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ లతో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ని ఉపయోగించిపర్యావరణ కారకాలు మరియు నేల పోషకాల ఆధారంగా తగిన పంటను అంచనా వేయడం అనే అంశంపై అశోక్ పరిశోధన చేసారని చెప్పారు. ఆచార్య పి.సురేష్ వర్మ మార్గదర్శకత్వంలో పరిశోధనను పూర్తి చేసారని తెలిపారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతాలైన గోదావరి జిల్లాలో ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడినపరిశోధనలుఎంతో ఉపయోగపడతా యని వారిని అభినందించారు. పిహెచ్.డి అందుకున్న అశోక్ కు రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, విభాగాధ్యాపకులుశుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, రిసెర్చ్ డెవలప్మెంట్ సెల్ డీన్ డా.కె.రమణేశ్వరి,స్టూడెంట్‌అఫైర్స్‌డీన్ డా.ఎన్.ఉదయ భాస్కర్, డా.పి.ఉమమహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శరణార్ధులకు చేయూత

- అనాధులకు ఆపన్నహస్తం
- మీకోసం మేమున్నాం టీం
- చైర్మన్ నీలి ప్రకాష్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** శరణార్థులకు చేయూత, అనాధు లకు ఆపన్న హస్తం, అందిం చడమే మీకోసం మేమున్నాం, సంస్థ అందించే ముఖ్యమైన విధులు విధానాలని మీకోసం మేము న్నాం సంస్థ చైర్మన్ నీలి ప్రకాష్,తెలియజేశారు. సోమవారం ఆ సంస్థ కార్యాలయంలో మండల కేంద్రంలోని విజయ కాలనీకి చెందిన అనాథ నాయిని అనిల్,దాతల సహకారంతో 17,500/- రూపాయల నగదు కేసరి శ్రావణి,తోటపల్లి మాధవరావు,చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ సంస్థ యొక్క ముక్యోద్దేశం అందరికీ మంచి ఆరోగ్యం,నిరుపేదలకు చదువు కోసంచేయూత,ప్రతీ ఆదివారం పేదలకు భోజనఏర్పాట్లు,కష్టాల్లో ఉన్నవాళ్లను ఆదుకోవడం,తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్,రంగు వెంకట్, ఎం.వి.ఎస్.ఎన్.చారి, మామిడి సతీష్,బి.వి.ప్రతాప్, చింతల పూడిలక్ష్మీ,దొడ్డి మోహన్ రావు,తది తరులు పాల్గొన్నారు.

## జగన్‌ను మళ్లీ సీఎం చేస్తేనే రాష్ట్రానికి మరింత మేలు

– ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** రాష్ట్రాన్ని ఒక ప్రణాళిక బద్దంగా, అభివృద్ధి చేస్తు అన్నివర్గాల సంక్షేమానికి కృషిచేసిన ముఖ్యమంత్రి జగన్మో హన్రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రానికి, మనకి మరింత మేలు జరుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం మండలం లోని జె.కొత్తూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని, వెల్నెస్ సెంటర్ను ఆయన ప్రారంభించారు. జె.కొత్తూరు గ్రామ సర్పంచి నకిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు, దీనితో పాటు గ్రామానికి జరిగినఅభివృద్ధిని తెలిపేడిస్ప్లేబోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జె.కొత్తూరు గ్రామానికి వివిధ పథకాల ద్వారా 27కోట్లు రూపాయిలు లబ్ధి చేకూరిందని అన్నారు.గ్రామ సర్పంచి నాగేశ్వరరావు పార్టీల రహితంగా గ్రామంలో అందరి హితాన్ని కోరి పనిచేస్తున్నారని, అభివృద్ధికోసం కృషి చేస్తారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిని రాబోయో ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే మనకి మన రాష్ట్రానికి కలిగే మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నేత జ్యోతుల రామస్వామి,జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పెద్దాడ రాజబాబు తదితరులు ఉన్నారు.